ప్రజాశక్తి
శుక్రవారం 23 జూన్ 2023
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

అమర్‌నాథ్‌కు ఏమైంది ?

- తుమ్మపాలపై వీడని మౌనం
- భాగాలుగా అమ్మాలని యోచన
- చరాస్తుల విలువ కట్టేందుకు వచ్చిన అధికారులు
- అడ్డుకున్న రైతు, కార్మిక సంఘాలు

తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ (ఫైల్ ఫొటో)

అమర్‌నాథ్

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

సుదీర్ఘ చరిత్ర కలిగిన తుమ్మపాల (అనకాపల్లి వివి రమణ కో - ఆపరేటివ్) సుగర్ ఫ్యాక్టరీ మరికొద్ది రోజుల్లో కనుమరుగుకానుంది. అమ్మకానికి మరో అంకం మొదలైంది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్ అచేతనంతో ఫ్యాక్టరీ చేజారిపోతోంది. కొత్త పరిశ్రమ తేలేకపోయినా, ఎంతో చరిత్ర ఉన్న సహకార ఫ్యాక్టరీని పరిరక్షించు కోలేకపోయిన అసమర్థునిగా నిలిచి పోనున్నారు. ఇది కూడా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న అనకాపల్లి నియోజకవర్గంలోని ఫ్యాక్టరీ కావడం మంత్రికి మరింత అప్రతిష్ట మిగలనుంది. ఫ్యాక్టరీ అమ్మబోమంటూనే చరా స్తుల విలువ కట్టేందుకు ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పుతామంటూనే ఆస్తుల మందిపునకు లిక్విడేటర్‌ను పెట్టింది. ఫ్యాక్టరీ ఆస్తులు అమ్మకానికి పెట్టేందుకు దూకుడుగా అడుగులు వేస్తోంది. ఇంత జరుగుతున్నా... మంత్రి అమర్‌నాథ్‌కు మిగతా 2లో..

గో బ్యాక్ వాల్యుయేటర్స్

వాల్యుయేటర్స్ కారును అడ్డగించిన నాయకులు, రైతులు

ప్రజాశక్తి - అనకాపల్లి : ప్రభుత్వ ఆదేశాలతో అనకాపల్లిలోని వివి రమణ సహకార చక్కర కర్మాగారం చరాస్తుల విలువ కట్టేందుకు వచ్చిన బృందాన్ని గురువారం సిపిఎం, రైతు సంఘాల నేతలు, రైతులు అడ్డగించారు. ఇప్పటికే ఫ్యాక్టరీ లిక్విడేటరుగా వ్యవహరిస్తున్న శాస్త్రి ఇటు సభ్య రైతులకుగానీ, అటు ఫ్యాక్టరీ కార్మికులకుగానీ ఆ విషయాన్ని తెలియపరచకుండా గోప్యంగా ఉంచడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆస్తి అయిన తుమ్మపాల ఫ్యాక్టరీని రైతులకు తెలియకుండా ఎలా అమ్మేస్తారని మండిపడ్డారు. దీనిపై వివరణ కోరేందుకు రైతు సంఘాలు, సభ్య రైతులు ప్రయత్నించగా ఫ్యాక్టరీకి ఉన్న రెండు ప్రధాన గేట్లకు తాళాలు వేయడంతో వారు మరింత ఆగ్రహానికి గురయ్యారు. అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు.

మాట్లాడుతున్న లోకనాథం, చిత్రంలో జగ్గునాయుడు, జగన్

ఎంపీ కుటుంబం కిడ్నాప్‌పై

సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ కుటుంబం, ఆడిటర్ జివి కిడ్నాప్ ఉదంతంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50 గంటల పాటు ఎంపీ కుటుంబాన్ని, ఆడిటర్ వెంకటేశ్వరరావు (జివి)లను చిత్ర హింసలు పెట్టినట్లు స్వయాన ఎంపీగారే ప్రెస్‌మీట్‌లో తెలియజేశారన్నారు. కిడ్నాపర్లు డబ్బులు డిమాండ్ చేసారని తెలిపారన్నారు. అలాగే పోలీసులు సకాలంలో జోక్యం చేసుకొని ప్రాణనష్టం లేకుండా బయటపడ్డామని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఈ మొత్తం వ్యవహారం ప్రజలకు అనేక అనుమానాలను కలిగిస్తోందన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేస్తే తప్ప వాస్తవాలు బయటకు రావన్నారు. కిడ్నాపర్ హేమంత్ కూడా ఎంపీతో తనకు లావాదేవీలు ఉన్నాయని, దాదాపు రూ.5 కోట్లు ఇవ్వాలని చెప్పినట్టు ప్రచారం జరుగుతోందన్నారు. ఇందులో వినిపిస్తున్న సుబ్బలక్ష్మి ఎవరు ? అన్నది తేల్చాలన్నారు. ఈ నేపథ్యంలో ఈ కేసును సమగ్ర విచారణ మిగతా 2లో..

వైసిపి పాలన అప్పుల పుట్ట!

వార్త 7లో..

అక్రమ సస్పెన్షన్లను రద్దు చేయాలి

వార్త 2లో..

రెండు వారాల్లో మూడు మండలాలకు బదిలీ

వార్త 7లో..

వెంకట సంతోష్‌కుమార్ కుటుంబీకులకు ధ్రువపత్రం అందజేస్తున్న విమ్స్ డైరెక్టర్ రాంబాబు

ఐదుగురికి ప్రాణదానం

ఆరిలోవ యువకుని అవయవాలు దానం వార్త 3లో..

మళ్లీ ల్యాండ్ పూలింగ్ !

- కొత్త ప్రతిపాదనలతో విఎంఆర్‌డిఎ సిద్ధం
- వ్యతిరేకిస్తున్న ఆనందపురం, పద్మనాభం రైతులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ మెట్రో పొలిటన్ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (విఎంఆర్‌డిఎ) సరికొత్తగా విశాఖ జిల్లాలోని ఆనందపురం, పద్మనాభం, భీమునిపట్నం మండలాల్లో సుమారు 770 ఎకరాల ల్యాండ్ పూలింగ్ కోసం కసరత్తు ఆరంభించింది. ఈ మేరకు జిఒ నెంబరు 72ను విడుదల చేస్తూ ఒక సెంటు పేదలకు, జగనన్న ఎంఐజి ప్లాట్లు (ఇళ్ల) కోసం ఈ ల్యాండ్ పూలింగ్ చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. 2024 ఎన్నికలు సమీపిస్తుండడంతో భూ సమీకరణ, ఇళ్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున హడావుడి చేస్తోంది. అయితే ఆనందపురం, పద్మనాభం మండలాలకు చెందిన రైతులు పలువురు ఈ కొత్తగా చేపట్టబోయే వుడా ల్యాండ్ పూలింగ్‌ను వ్యతిరేకిస్తున్నారు. తమ భూమిని, ఉపాధిని కోల్పోయి ప్రభుత్వానికి స్థలాలను ఇచ్చేది లేదంటూ శొంఠ్యాం, తునివలస, నర్సాపురం రైతులు ఇప్పటికే రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. తాము అవసరమైతే ఎంతదాకైనా వెళ్లి పోరాడతాం తప్ప ల్యాండ్ పూలింగ్‌కి అంగీకరించబోమంటూ వెల్లడిస్తున్నట్లు రెవెన్యూ వర్గాల నుంచి వినిపిస్తోంది. గతంలో ఈ మండలాల్లో ప్రభుత్వం వేల ఎకరాలను సేకరించిన సంగతి తెలిసిందే. జగనన్న కాలనీలను ఇప్పటికే పలుచోట్ల పై మండలాల్లో నిర్మించింది. గృహ ప్రవేశాల్లో మాత్రం జాప్యం నెలకొంది. రోజుకు వెయ్యి ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి చూపెట్టాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష్యాలను ప్రభుత్వం విధించినా సరే అందుకు తగ్గట్టుగా భూమి లభ్యం కావడం లేదు. దీంతో రైతులు పండించుకునే భూమిని లాక్కొనే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ విఎంఆర్‌డిఎను ఇందుకనుగుణంగా ఎగదోస్తోంది. ఇలా జిఒ నెంబరు 72 ద్వారా ఆనందపురం మండలంలో అత్యధికంగా 400 ఎకరాల వరకూ భూమిని సేకరించే పనిని విఎంఆర్‌డిఎ మిగతా 2లో..

ఏ మండలంలో ఎంతెంత ల్యాండ్ పూలింగ్?

మండలం	గ్రామం	ఎకరాలు
పద్మనాభం	తునివలస, నర్సాపురం	116 ఎకరాలు
ఆనందపురం	ముకుందపురం	72
	శొంఠ్యాం	232
	కుసులవాడ	67
	బాకురుపాలెం	20
	జగన్నాథపురం	3

అక్రమ సస్పెన్షన్లను రద్దు చేయాలి

సచివాలయ సెక్రటరీలపై నిర్బంధ చర్యలు తగవు : సిపిఎం, సిఐటియు

ప్రజాశక్తి - కలెక్టరేట్

వార్డు సచివాలయ పర్యావరణ, శానిటేషన్ సెక్రటరీల అక్రమ సస్పెన్షన్లను రద్దు చేయాలని, 'చెత్త సేకరణ' యూజర్ ఛార్జీల వసూళ్ల నుంచి వారిని మినహాయించాలని, చెత్తపై యూజర్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జివిఎంసిలో ఆ పార్టీ ఫ్లోర్ లీడర్, 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జివిఎంసి కమిషనర్‌కు గంగారావు లేఖ కూడా రాశారు.

జివిఎంసి సచివాలయ ఉద్యోగులపై వైసిపి ప్రభుత్వం నిర్బంధ చర్యలకు పూనుకుందని జగ్గునాయుడు పేర్కొన్నారు. చెత్తపై యూజర్ ఛార్జీలను ప్రజల నుంచి వసూలు చేయలేదని సచివాలయంలోని పర్యావరణ, శానిటేషన్ సెక్రటరీలపై సస్పెన్షన్ విధించడం పూర్తి అప్రజాస్వామిక చర్య అని తెలిపారు. ఉద్యోగులపై నిర్బంధం ప్రయోగించిన ఏ ప్రభుత్వమూ బతికిబట్ట కట్టలేదన్నారు. చెత్తపన్ను వసూలు చట్ట విరుద్ధమన్నారు. ఆస్తి పన్నులోనే చెత్త సేకరణ పన్ను కూడా ఉందని అన్నారు.

వార్డు సచివాలయ పర్యావరణ, శానిటేషన్ సెక్రటరీలపై జివిఎంసి అధికారులు ఏకపక్షంగా తీసుకుంటున్న చర్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని సిపిఎం ఫ్లోర్ లీడర్ గంగారావు అన్నారు. గతంలో జోన్-4లో అధికారుల వేధింపులు భరించలేక ఒకరు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. కొంత కాలంగా చెత్త సేకరణ యూజర్ ఛార్జీలు వసూళ్ల టార్గెట్లు ఇస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. వసూలు లక్ష్యాలు పూర్తిచేయకపోతే సస్పెండ్ చేస్తామని బెదిరించడం అన్యాయమన్నారు. చెత్తపై యూజర్ ఛార్జీల నిర్ణయంపై హైకోర్టులో 78వ వార్డు కార్పొరేటర్‌గా తాను రిట్ పిటీషన్ దాఖలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అది ప్రస్తుతం విచారణలో ఉందని, ప్రజలు చెత్త యూజర్ ఛార్జీలపై తీవ్ర పోరాటం చేస్తున్నారని తెలిపారు.

ఈ నేపథ్యంలో వార్డు సచివాలయ పర్యావరణ, శానిటరీ సెక్రటరీలను ప్రజలపైకి ఉసిగొల్పడం జివిఎంసికి తగని పనని అన్నారు.

అక్రమ సస్పెన్షన్లను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, జివిఎంసి ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి పి.వెంకటరెడ్డి వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు.

మొదటి పేజీ తరువాయి..

అమర్‌నాథ్‌కు ఏమైంది ?

ఏమైందోగానీ ఫ్యాక్టరీ విషయమై మౌనం దాల్చుతున్నారు. ఫ్యాక్టరీ లోని చరాస్తులైన ప్లాంట్, మిషనరీ, స్క్రాప్, స్టోర్ మెటీరియల్ విలువ కట్టేందుకు గురువారం రహస్యంగా వచ్చిన అధికారులను ఎపి రైతు సంఘం నాయకులు, రైతులు, కార్మికులు అడ్డకొని బయటకు పంపించారు. లిక్విడేటర్ పివిఎస్ శాస్త్రి లేకుండానే చరాస్తుల విలువ కట్టేందుకు అధికారులు ఆదుర్ధాగా లోపలకు ప్రవేశించారు. ఈ నెల 30లోపు చరాస్తుల విలువ కట్టి నివేదిక సమర్పించాలని లిక్విడేటర్ కమిటీ కన్వీనర్, చిత్తూరు డిప్యూటీ కేన్ కమిషనర్ ఎంజె విక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు తుమ్మపాలను అమ్మకానికి పెట్టాలని భావించి, ప్రభుత్వం వెనక్కుతగ్గింది. రైతులు, రైతు, కార్మిక సంఘాల నుంచి ప్రతిఘటన బలంగావుండడంతో ముందడుగు వేయలేకపోయింది. ఇపుడు వచ్చే ఎన్నికల్లోపు ఈ ఫ్యాక్టరీ అమ్మకం పూర్తిచేయాలన్న ఆలోచనలో ప్రభుత్వమున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే తొలుత చరాస్తుల విలువ కట్టి, అమ్మకానికి పెట్టనుంది. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత ఫ్యాక్టరీ స్థిరాస్తుల విలువకట్టించి కావాల్సిన వారికి కట్టబెట్టనుంది. ఫ్యాక్టరీ అమ్మకానికి పెట్టాలన్న టిడిపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించిన వైసిపి అధికారంలోకి వచ్చాక అదే పంథాను అనుసరిస్తోంది. కో - ఆపరేటివ్ సుగర్ యాక్ట్ ప్రకారం రైతుల షేర్లు కంటే ప్రభుత్వ షేర్లు తక్కువవుంటే ఫ్యాక్టరీని అమ్మే అధికారం ప్రభుత్వానికిలేదు. అందుకనే ఈసారి ఆస్తుల అమ్మకంలో నైపుణ్యం ప్రదర్శిస్తోంది. గుండగుత్తగా ఆస్తులన్నీ ఒకేసారి అమ్మకుండా, భాగభాగాలుగా అమ్మకానికి పెట్టి ఫ్యాక్టరీని వదిలించుకొని ఆదాయం రాబెట్టుకోవాలని చూస్తోంది. తొలుత చరాస్తులపై పడింది. తరువాత స్థిరాస్తులపైకి రానుంది. ఫ్యాక్టరీకి దాదాపు రూ.500 కోట్ల విలువైన 37 ఎకరాల స్థిరాస్తులున్నాయి.

1935లో 50 టన్నుల క్రషింగ్ సామర్ధ్యంతో ప్రారంభమై, వెయ్యి టన్నుల సామర్థ్యానికి విస్తరించిన తుమ్మపాలను ఆధునికీకరించకుండా ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయి. తమ వాటాకింద 12,769 మంది రైతులు కోటీ 36 లక్షలా 81 వేలా 300 రూపాయలు షేర్‌గా పెట్టారు. అయితే ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించి ఫ్యాక్టరీ మరమ్మతులు, రైతుల బకాయిల నిమిత్తం ఇచ్చిన రూ.19 కోట్లా 52 లక్షలా 43 వేల రూపాయల రుణాన్ని తన షేర్ కింద మార్చుకుంది. రైతుల అవసరాలకు అనుగుణంగా ఫ్యాక్టరీని ఆధునికీకరించి, ఉప ఉత్పత్తులు తయారుచేయకుండా అమ్మకానికి కుట్రలు పన్నుతూ వస్తోంది. అయితే ప్రభుత్వ చర్యలను రైతు, కార్మిక సంఘాలు అడ్డుకుంటున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పుతామని చెప్పి చరాస్తుల విలువ కట్టించడం సరికాదని ఎపి రైతు సంఘం అధ్యక్షులు కర్రి అప్పారావు, కోశాధికారి నాయినిబాబు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.బాలకృష్ణ అన్నారు.

మళ్లీ ల్యాండ్ పూలింగ్ !

తలపై పెట్టింది. అయితే రైతులు ఇప్పటికే తమ అసమ్మతిని పలుచోట్ల వినతిపత్రాలు, ఆందోళనల ద్వారా రెవెన్యూ ఉన్నతాధికారుల దృష్టికి తెస్తున్నారు.

భూ సమీకరణ, ప్రైవేట్ లే అవుట్లపై నివేదిక ఏం చెబుతోంది?

ఇప్పటికే విశాఖ జిల్లా పద్మనాభం, ఆనందపురం మండలాల్లో భూములను ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేయడంతో పశుపోషణకు గ్రాసం లేకుండా పోయిందని, పశువులను రైతులు అమ్మేసుకునే పరిస్థితులు నెలకొంటున్నాయని నివేదికలు సిద్ధమయ్యాయి. ఎక్కడ చూసినా ఆనందపురం మండలంలో పదుల సంఖ్యలో ప్రైవేట్ వ్యక్తుల భారీ లే అవుట్లే దర్శనమిస్తున్నాయి. కంచెలు వేసెయ్యడంతో పశువుల రాకకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దీంతో పశువుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని తెలుస్తోంది. తాజాగా ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్‌కు మరో దఫా సన్నాహాలు చేయడంపై రైతుల్లో నిరసన వ్యక్తమవుతోంది.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

చేయాలన్నారు. ఎంపీ సత్యనారాయణ విశాఖలో రాజకీయాలు, హైదరాబాద్‌లో వ్యాపారాలు చేసుకుంటానని ప్రకటన చేశారన్నారు. అలాగే విశాఖలో బిల్డింగ్ అనుమతులకు అనేక ఇబ్బందులు పెడుతున్నారని ప్రకటించారన్నారు. ఇవన్నీ చూస్తే ఆయనకు వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించడం తప్ప మరొక వ్యాపకం లేదని తెలుస్తోందన్నారు. ఈ ఘటన తరువాత ప్రజలు శాంతిభద్రతలు పట్ల ఆందోళనలు చెందుతున్నారన్నారు. శాంతియుతంగా ఉన్న విశాఖలో ఇటువంటి ఘటనలు జరగడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీని గురించి కనీసం ఎంపీ పట్టించుకోకుండా తన వ్యాపార సామ్రాజ్యం గురించే ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రజలు ఏమైపోయినా ఆయనకు పర్వాలేదా ? అని ప్రశ్నించారు. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎంపీ అనేక అవకతవకలకు పాల్పడినట్టు ప్రజలు అనుకుంటున్నారన్నారు. ఈ కిడ్నాప్ ఘటనలో కూడా జివి ద్వారా రూ.కోటి 70 లక్షలు కొన్ని గంటల్లో ఎలా సేకరణ జరిగిందో ? ఆ డబ్బులు ఎవరు ఇచ్చారో ? ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎంపీ తన వ్యాపార లావాదేవీలుపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.

పోలీసులు కిడ్నాప్ విషయం తెలిసిన నాలుగు గంటలలో నిందితులను పట్టుకోవడం, ప్రాణనష్టం నివారించడం మంచి పరిణామమని అన్నారు. అయితే ఈ ఘటనను తక్కువ చేసి చూపడం సరైంది కాదన్నారు. ఘటన జరిగిన తరువాత కూడా నిఘా వ్యవస్థ వైఫల్యాలు స్పష్టంగా కన్పిస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఎంపీ కుటుంబానికే రక్షణ కల్పించలేనప్పుడు, విశాఖ ప్రజలకు ఎలా రక్షణ కల్పిస్తుందని ప్రశ్నించారు. విశాఖలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో దందాలు కొనసాగుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. రౌడీలకు, వ్యాపారులకు, రాజకీయ నాయకులకు సంబంధాలు ఏమిటో ఈ ఉదంతం బట్టి స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఈ కిడ్నాప్‌ను నాటకీయ పరిణామంగా చూడకూడదని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని, ఇందులో తాత్సారం చేయరాదని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా సరైన విచారణ జరిపించకుండా నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, విశాఖ ప్రజల శాంతిభద్రతలు కాపాడే చర్యలు చేపట్టాలని కోరారు. మీడియా సమావేశంలో పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, కార్యదర్శివర్గ సభ్యులు బి.జగన్ పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సు సర్వీసులు పెంచాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విశాఖ జిల్లాలో బస్సు ట్రిప్పులు, రద్దీ రూట్‌లలో సర్వీసుల సంఖ్య పెంచాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యుఎస్ఎన్.రాజు, సంతోష్, జిల్లా నాయకులు తులసి కోరారు. గురువారం ఆర్‌టిసి రీజినల్ మేనేజర్ ఎ.అప్పలరాజును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభంకావడంతో విద్యార్థులు విద్యాలయాలకు వెళ్లాల్సి ఉందన్నారు. ఉద్యోగాలు చేసేవారు, వివిధ పనులుపై తిరిగే ప్రయాణికులు నగరంలో ఎక్కువ సంఖ్యలో వున్నారన్నారు. బస్ సర్వీసులు ప్రయాణికులకు తగ్గట్టు లేకపోవడం బాధాకరమన్నారు. తగినన్ని బస్సులు లేక విద్యార్థులు ఫుట్‌బోర్డులపై ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు. అందువల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. గతంలో విద్యార్థులు ప్రమాదాలకు గురైన సందర్భాలూ ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలకూ ఆస్కారం లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఉద్యమిస్తామని తెలిపారు.

కొనసాగుతున్న రైళ్ల రద్దు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఖరగ్‌పూర్ డివిజన్‌లో భద్రతా పనుల కారణంగా మరొక 8 రైళ్లు రద్దు చేయబడ్డాయని రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు. ఈ క్రమంలో జూన్ 23 శుక్రవారం 22817 హౌరా-మైసూర్ ఎక్స్‌ప్రెస్, 18045 షాలిమార్-హైదరాబాద్ ఈస్ట్ కోస్ట్, 18046 హైదరాబాద్-షాలిమార్ ఈస్ట్ కోస్ట్, 22807 సంత్రాగచ్చి-ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 22850 సికింద్రాబాద్- షాలిమార్ ఎక్స్‌ప్రెస్, 07029 అగర్తల - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌లను, జూన్ 25 ఆదివారం 22818 మైసూర్-హౌరా ఎక్స్‌ప్రెస్, 22808 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్-సంత్రాగచ్చి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేసినట్టు ఆయన తెలిపారు.

గూడ్స్ షెడ్‌ల అభివృద్ధిపై సమీక్ష

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : డివిజన్‌లో గూడ్స్ షెడ్‌లను మెరుగు పరిచే క్రమంలో విశాఖపట్నం న్యూ గూడ్స్ కాంప్లెక్స్, కంటకాపల్లిలోని గూడ్స్ షెడ్‌లను డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్ సత్పతి గురువారం తనిఖీ చేశారు. ప్రస్తుతం ఉన్న సౌకర్యాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి పనుల కోసం కొత్త ప్రాంతాలను గుర్తించారు. లోడింగ్, అన్‌లోడింగ్ సౌకర్యాలను మెరుగుపరిచేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు.

పనుల తీరును అడిగి తెలుసుకుంటున్న డిఆర్‌ఎం

బిజెపిని గద్దె దించాల్సిందే

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మతతత్వ బిజెపిని కేంద్రంలో గద్దె దించాల్సిందేనని సిపిఐ రాష్ట్ర నాయకులు ఎజె స్టాలిన్ పిలుపునిచ్చారు. సిపిఐ విశాఖ జిల్లా కార్యవర్గ, సమితి సమావేశాలు గురువారం అల్లిపురంలోని ఆ పార్టీ కార్యాలయంలో అత్తిలి విమల అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, AT : VISAKHAPATNAM
I.P.25/2023

Between:
Kolli Lakshmi Venkata Varaprasad Reddy,
S/o. late K.H. Rao, Hindu,
aged 44 years,
R/at. D.No. 57-16-30,
Subhash Nagar,
Near GVMC High School,
Visakhapatnam-8. ...Petitioner
And:
D. Lakshmi & 5 others
...Respondents

GENERAL NOTICE

The public are hereby informed that the above petitioner filed the above I.P.No.25/2023 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge Court, at Visakhapatnam to declare him as an insolvent and the matter stands posted to **31-07-2023** for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on **31-07-2023** either in person or through an Advocate at **10:30 A.M.**

(By the Order of the Hon'ble II Addl. Senior Civil Judge Court, At Visakhapatnam)
P. KIRAN KUMAR,
Advocate
Visakhapatnam,
Cell: 8885544480.

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.1519/2022

Between :
State Bank of India, SME Centre,
Collectorate Compound,
Maharanipeta, Visakhapatnam,
Rep. by its Manager ... Plaintiff
And:
M/s. Light Decors, Rep. by its Proprietrix: Abhilasha Shyamsukha & Another ... Defendants

SUMMONS

To,
D-1: M/s. Light Decors, Rep.by its Proprietrix: Abhilasha Shyamsukha, D.No.50-92-37, Santhipuram, Sankaramatam Road, Visakhapatnam-16.
D-2: Abhilasha Shyamsukha, S/o. Shyamsukha Sunil Jain, Prop: of M/s. Light Decors, D.No.31-35-19, Neelamma Vepachettu, Near Allipuram Church, Vivekananda Colony, Visakhapatnam-530016.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **21-08-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **21-08-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI, Advocate
Visakhapatnam. **Cell: 7396518669.**

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి అమలాపురం వారి కోర్టులో
A.S.No. 77 of 2018

బిట్వీన్:
పల్లపోతు వీరవెంకట సత్యనారాయణ, తండ్రి: బ్రహ్మానందం, హిందువు, వయస్సు 55 సం॥లు, అంతర్వేదిపాలెం, సఖినేటిపల్లి మండలం, తూ॥గో॥జిల్లా, ప్రస్తుతం కోనసీమ జిల్లా.
...అప్పిలెంటు
అండ్
కాపా శైలజ వగైరాలు **...రెస్పాండెంట్లు**
టు: కాపా శైలజ, భర్త: శరత్ బాబు, హిందువు, వయస్సు 33 సం॥లు, అంతర్వేదిపాలెం, సఖినేటిపల్లి మండలం, ప్రస్తుతం రైతు బజార్ ఎదురుగా, సీతమ్మధార, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా.
...1వ రెస్పాండెంటు

పైన పేర్కొన్న అప్పీలు A.S.No.77/2018 లో మీ హాజరు కొరకు ఎన్నిసార్లు కోర్టు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియపర్చునది **ది. 30-06-2023న మీరు అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి ఎదురుగా ఉదయం గం॥10:30 ని॥లకు హాజరు కావలెను.** లేని ఎడల మిమ్మల్ని ఎక్స్‌పార్టీ చేసి సదరు అప్పీలు మీ పరోక్షములో తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మహమ్మద్ ఇక్బాల్
అమలాపురం, అప్పీలెంటు తరుపు న్యాయవాది,
22-06-23. అమలాపురం. సెల్: 98484 85961

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి అమలాపురం వారి కోర్టులో
I.A.No.2656/2018 in A.S.No. 77of2018

బిట్వీన్:
పల్లపోతు వీరవెంకట సత్యనారాయణ, తండ్రి: బ్రహ్మానందం, హిందువు, వయస్సు 55 సం॥లు, అంతర్వేదిపాలెం, సఖినేటిపల్లి మండలం, తూ॥గో॥జిల్లా, ప్రస్తుతం కోనసీమ జిల్లా.
...పిటీషనరు /అప్పిలెంట్లు
అండ్
కాపా శైలజ వగైరాలు
...రెస్పాండెంట్లు /రెస్పాండెంట్లు
టు: కాపా శైలజ, భర్త: శరత్ బాబు, హిందువు, వయస్సు 33 సం॥లు, అంతర్వేదిపాలెం, సఖినేటిపల్లి మండలం, ప్రస్తుతం రైతు బజార్ ఎదురుగా, సీతమ్మధార, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా.
...1వ రెస్పాండెంటు

పైన పేర్కొన్న పిటీషనులో I.A.No.2656 of 2018 in A.S.No.77/2018 లో మీ హాజరు కొరకు ఎన్నిసార్లు కోర్టు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియపర్చునది **ది. 30-06-2023న మీరు అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి ఎదురుగా ఉదయం గం॥10:30 ని॥లకు హాజరు కావలెను.** లేని ఎడల సదరు పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
మహమ్మద్ ఇక్బాల్
అమలాపురం, పిటీషనరు తరుపు న్యాయవాది,
22-06-23. అమలాపురం. సెల్: 98484 85961

అవయవదానంతో ఐదుగురికి ప్రాణదానం

ప్రజాశక్తి - అరిలోవ : ప్రమాదవశాత్తు బహుళ అంతస్తుపై నుంచి కింద పడి ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి అవయవాలను విమ్స్ ఆసుపత్రికి మృతుని బంధువులు దానం చేయడంతో ఐదుగురికి ప్రాణ భిక్ష లభించింది. ఆరిలోవకు చెందిన వెంకట సంతోష్‌కుమార్ (32) ఒక భవనం రెండవ అంతస్తులో ఏసీ రిపేరు చేస్తుండగా ప్రమాదవశాత్తూ కిందపడ్డాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని బంధువులు విమ్స్ ఆసుపత్రికి అవయవ దానం చేయాలని నిర్ణయించారు. విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు ఆధ్వర్యాన నిష్ణాతులైన శస్త్ర చికిత్స నిపుణులు ఆలస్యం చేయకుండా మృతునికి చెందిన రెండు మూత్రపిండాలు, కాలేయం, రెండు కార్నియల్‌ను సేకరించారు. దీనిపై విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు గురువారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. సేకరించిన ఐదు అవయవాలు చట్టబద్ధంగా జీవనధాన్ పోర్టర్లో అవయవాల కోసం నమోదు చేసుకున్న ఐదుగురు

బ్రెయిన్ డెడ్ అయిన వెంకట సంతోష్‌కుమార్ (ఫైల్)

వివరాలు వెల్లడిస్తున్న విమ్స్ డైరెక్టర్ రాంబాబు

సీనియర్ రోగులకు సకాలంలో అందించామన్నారు. ఈ అవయవ దానం వల్ల ఐదుగురు ప్రాణాలు కాపాడగలిగామన్నారు. అవయదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలన్నారు. అవయవదానం చేసిన మృతుని బంధువులకు రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే జీవన్ ధాన్ పోర్టల్లో 2900 రోగులు పేర్లు నమోదు చేసుకున్నారని, వీరిలో1900 మందికి మూత్రపిండాలు, 700 మందికి కాలేయం, మిగిలిన వారికి ఇతర అవయవాలు అవసరమని తెలిపారు. బ్రెయిన్ హేమరేజ్‌తో మృతి చెందిన వెంకట సంతోష్‌కుమార్‌కు చెందిన ఒక మూత్రపిండాన్ని అపోలో ఆసుపత్రికి, మరొక మూత్రపిండాన్ని కిమ్స్ ఆసుపత్రికి, కాలేయం పినాకిల్ ఆసుపత్రికి, రెండు కార్నియాలను ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రికి అందజేశామని చెప్పారు.

నేరాలు ఘోరాలు

ఫోక్సో కేసులో యువకునికి మూడేళ్ల జైలు

-రూ.20 వేలు జరిమానా

ప్రజాశక్తి -కొత్తకోట : బాలికపై అత్యాచారయత్నం కేసులో గర్నికం గ్రామ యువకునికి విశాఖ పోక్సో కోర్టు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.20వేల అపరాధ రుసుమును విధించిందని రావికమతం ఎస్ఐ ఉమమహేశ్వరరావు గురువారం తెలిపారు. 2018లో గర్నికం గ్రామానికి చెందిన ఒక బాలిక సైకిల్ తొక్కుకుంటూ ఆడుకుంటుండగా, అదే గ్రామానికి చెందిన కేశంశెట్టి చిరంజీవి(25) బాలిక వెనుక నుంచి పట్టుకుని, సమీపంలోని చెరకు తోటలోకి తీసుకువెళ్లి అత్యాచారయత్నానికి ప్రయత్నించాడు. బాలిక గట్టిగా కేకలు వేయడంతో చుట్టుప్రక్కల రైతులు, కుటుంబీకులు వచ్చి బాలికను రక్షించారు. చిరంజీవిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు అనంతరం రావికమతం పోలీసులు సమర్పించిన ఆధారాలతో కోర్టు ఈ మేరకు తీర్పునిచ్చిందన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ : స్థానిక ముస్లిం బడి వెనక ఉన్న ఖాళీ స్థలంలో గురువారం ఉదయం వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. కొత్తవీధికి చెందిన మల్లేశ్వరరావు (30) చెట్టుకు ఉరేసుకుని ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా మృతుడు మల్లేశ్వరరావు కళాసీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

గంజాయితో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-గొలుగొండ : నాలుగు కేజీల గంజాయితో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కేడిపేట ఎస్ఐ ఎం.ఉపేంద్ర తెలిపారు. గొలుగొండ మండలం ఏఎల్ పురం ఆర్‌టిసి బస్‌స్టాండ్ వద్ద గుంటూరు జిల్లాకు చెందిన కుంచం చినరాజప్ప(18), గూడి పవన్‌కుమార్(20), మందపల్లి వీరాంజేయనేయులు(35)లు బస్సు కోసం ఎదురు చూస్తుండగా అనుమానంతో బ్యాగ్ తనిఖీ చేయడంతో అందులో గంజాయిని ఉన్నట్లు గుర్తించారు. వీరి వద్ద రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు.

ముగిసిన యోగా దినోత్సవం

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం దాకమర్రి రఘు ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ప్రారంభమైన అంతర్జాతీయ యోగా దినోత్సవం గురువారంతో ముగిసింది. యోగా శిక్షకురాలు కె.జగదీశ్వరి ఆధ్వర్యాన యోగాసనాలు వేశారు. యోగా గురువులు కె.శ్రీనివాసరావు, ఎం.వెంకటరమణ ఆధ్వర్యాన వివిధ ఆసనాలు, వాటి ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు యోగా విశిష్టతను తెలుసుకున్నారు. ప్రాణాయామం, జ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రఘు కళాశాల చైర్మన్ కలిదిండి రఘు ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి -భీమునిపట్నం : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక ప్రభుత్వ డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎల్.సుధాకర్ కోరారు. స్థానిక డైట్‌లో గురువారం ప్రపంచ వర్షారణ్యాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, 6 శాతం వర్షారణ్యాలు, 50 శాతం ప్రజలు, జంతువులు ఈ భూగోళాన్ని ఆక్రమించి ఉన్నాయని, భూమి అవసరాలు ప్రస్తుతం మొక్కలు తీర్చజాలని పరిస్థితికి తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. అధ్యాపకులు షేక్ అల్లా ఉద్దీన్, ఎం.మహాలక్ష్మి, గొట్టేటి రవి, సోమయాజులు, జె.మాధవి, షేక్ అల్లాఉద్దీన్ పాల్గొన్నారు. వర్షారణ్యదినోత్సవ నినాదాలతో విద్యార్థులు ప్రదర్శన చేశారు.

జ్యూట్ కార్మికులకు బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి- తగరపువలస : చిట్టివలస జ్యూట్ మిల్లు కార్మికులకు పూర్తి స్థాయిలో బకాయిలు చెల్లించాలని జ్యూట్ మిల్లు కాంగ్రెస్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పలరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.ఆదినారాయణరెడ్డి గురు వారం ఒక ప్రకటనలో యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు బకాయిలు చెల్లించకుండా, స్థలాలను అమ్మకానికి పెడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

బోయపాలెంలో నేడు గడపగడపకు...

పజాశక్తి -ఆనందపురం : గంభీరం పంచాయతీ బోయపాలెంలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వైసిపి అధ్యక్షులు బంక సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొంటారని, పార్టీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా వెలగపూడి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - ఆరిలోవ : తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు జన్మదిన వేడుకలను పలు వార్డుల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. 10వ వార్డు పరిధి కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి ఆధ్వర్యాన వార్డు టిడిపి కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, మద్దిల రాజశేఖర్, కేతా సత్యనారాయణ, మద్దిల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

11వ వార్డులో... : జివిఎంసి 11వ వార్డులో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను వార్డు పార్టీ అధ్యక్షులు ముడగ రాజారావు ఆధ్వర్యాన నిర్వహించారు. కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మూది అప్పారావు, లింగం సత్యనారాయణ, ఎం.కృష్ణంరాజు, రేఖా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

12వ వార్డులో...: వార్డు టిడిపి ఇన్‌ఛార్జి ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యాన తోటగరువు టిడిపి కార్యాయంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, ఒమ్మి పోలారావు, ఏడువాక సన్యాసిరావు, నమ్మి గణేష్, దువ్వి తాతారావు పాల్గొన్నారు.

రింగు వలలతో మత్స్య సంపద తగ్గుదల

మాట్లాడుతున్న వి.జయ

ప్రజాశక్తి -భీమునిపట్నం : రింగు వలల వాడకం వల్ల సముద్రంలో మత్స్య సంపద తగ్గిపోనుందని జిల్లా మత్య శాఖ సంయుక్త సంచాలకులు జి.విజయ స్పష్టంచేశారు. జివిఎంసి నాలుగో వార్డు పరిధి మంగమారిపేట సామాజిక భవనం వద్ద గురువారం మత్స్య, పోలీసు శాఖ సంయుక్తంగా రింగు వలల నిషేధంపై అత్యవసర సమావేశం నిర్వహించారు. విశాఖ తీరంలో రింగు వలల వినియోగంపై కోర్టు నిషేధం విధించినందున, అందుకు అనుగుణంగా రింగువలలు వాడ రాదని చెప్పారు. కోర్టు ఆదేశాలను అతిక్రమించరాదన్నారు. డిఎస్‌పి కాళిదాసు మాట్లాడుతూ, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి రింగు వలలు వాడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఎం.విజయకృష్ణ, ఎఫ్‌డిఒ డి.లావణ్య, భీమిలి సిఐలు కె.లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, ఎస్ఐలు మురళీకృష్ణ, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి -మధురవాడ : కీర్తిశేషులు బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి ఉత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బెందాళం పద్మావతి పిలుపునిచ్చారు. బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. శత జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమంరలో భాగంగా ఈ నెల 25వ తేదీ ఉదయం 10గంటలకు శ్రీకాకుళం 7రోడ్ల జంక్షన్ వద్ద విగ్రహావిష్కరణ, ఎన్‌టిఆర్ మునిసిపల్ గ్రౌండ్‌లో సభ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ హాజరుకావాలని కోరారు.

సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 12వ వార్డు పరిధి పోలీస్టేషన్ వెనుక భాగంలో సామాజిక భవనం నిర్మాణానికి కార్పొరేటర్ అక్కరమాని రోహిణి ఆధ్వర్యాన తూర్పు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల గురువారం శంకుస్థాపన చేశారు. ఎంపీ నిధులు రూ.38 లక్షలతో ఈ సామాజిక భవనం నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి నాయకులు సత్తి మందారెడ్డి, పాపారావు, హుస్సేన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు అందిస్తున్న మహేశ్వరరావు

క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని పాండ్రంగి పంచాయతీ కుర్రపల్లి పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో క్రీడాకారులకు క్రీడా సామగ్రిని గురువారం పంపిణీచేశారు. విశాఖపట్నం నెహ్రూయువకేంద్రం సమన్వయ ఆధికారి జి.మహేశ్వరరావు, గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమి, రూపాకుల విశాలక్షి చారిటబుల్ ట్రస్ట్, ప్రకృతి చికిత్సాలయం సయుక్తంగా క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశాయి. ఈ సందర్భంగా మహేశ్వరరావు మాట్లాడుతూ, యువత దేశ సంపద అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని వారి నైపుణ్యాన్ని, ప్రతిభను చూపించాలన్నారు. సాంకేతిక రంగాల్లో కృషి చేసి దేశానికి కీర్తి తేవాలన్నారు. ఈ సందర్భంగా కురపల్లి, రేవిడి, రౌతులపాలెం, తునివలస, రెడ్డిపల్లి తదితర గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులకు పలురకాల క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో ఉత్తరాంధ్ర కళాకారుల ఉపాధ్యక్షులు యు.అప్పారావు, స్థానిక వ్యాపారి రెడ్డిపల్లి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు పి.కృష్ణారావు, పి.భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వికె.పాలెం పాల సంఘం అధ్యక్షునిగా అప్పలనాయుడు

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని విలాస్‌ఖాన్‌పాలెం పాల సంఘం అధ్యక్షునిగా బోని అప్పలనాయుడును పాడిరైతులు సంఘం పాలక వర్గసభ్యులు ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పద్మనాభం సూపర్‌వైజర్ బి.మహేష్ తెలిపారు. డెయిరీ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో నూతన కార్యవర్గం గ్రూపు లీడర్లను సంఘ సభ్యులతో ఎకగ్రీవ ఎన్నికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. బాందేవుపురం పాలసంఘంలో కూడా ఎన్నిక నిర్వహించినట్లు తెలిపారు.

సంజీవరెడ్డిని కలిసిన బోగవిల్లి

ప్రజాశక్తి -ములగాడ : అఖిల భారత ఐఎన్‌టియుసి అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డిని విశాఖపట్నం జిల్లా ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి బోగవిల్లి నాగభూషణం గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖపట్నంలోని అన్ని కర్మాగారాలలో ఐఎన్‌టియుసి పరిస్థితులను వివరించారు. నేవల్ డాక్‌యార్డ్, ఎంఎస్ ఐజి, గ్యాస్ బాట్లింగ్ కంపెనీ, లారీ డ్రైవర్స్ యూనియన్ ఎన్నికలలో ఐఎన్‌టియుసి విజయం సాధించిందని తెలిపారు. హిందుస్థాన్, షిప్‌యార్డ్, బిహెచ్‌ఇఎల్ ఎన్నికలలో కూడా ఐఎన్‌టియుసి విజయం సాధించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో నాయకత్వం అగ్రగామిగా ఉందని, దీన్ని జాతీయ ఉద్యమంగా చేసి, అన్ని కార్మిక సంఘాలను ఐక్యత చేసి జాతీయ స్థాయిలో పోరాటం చేయాలని వారి దృష్టికి తీసుకెళ్లారు. స్టీల్‌ప్లాంట్ కార్మికుల జీతభత్యాల విషయమై వేజ్ రివిజన్ అమలు జరగటం లేదని, దాన్ని పరిష్కరించడంలో కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రితో మాట్లాడి పరిష్కరించాలని కోరారు.

రిటైనింగ్ వాల్, సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 48వ వార్డులో రూ.కోటి ఏడు లక్షల 70వేలతో న్యూ శ్రీనివాసనగర్, శివలింగపురం ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్, సీసీ రోడ్లు, మెట్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు గురువారం శంకుస్థాపన చేశారు. ఆ అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా జివిఎంసి హార్టికల్చర్ అధికారి దామోదర్ సమన్వయంతో చెట్ల కొమ్మలను తొలగించారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ గంకల కవితఅప్పారావు మాట్లాడుతూ, గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో శ్రీనివాసనగర్, శివలింగపురం ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు రిటైనింగ్ వాల్, సీసీ రోడ్లు, మెట్లు, డ్రెయిన్లు ఏర్పాటుచేయాలని కోరారని, దీనిపై మేయర్‌ను కోరగా నిధులు మంజూరైనట్లు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-సీతమ్మధార : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వైసిపి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు చెప్పారు. జివిఎంసి 25వ వార్డు పరిధి రాజేంద్రనగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వార్డు కార్పొరేటర్ సారిపల్లి గోవిందుతో కలిసి కెకె.రాజు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజల సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్లు అన్నారు. ఎవరికైనా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, జివిఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కలు పట్టివేత

- ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి- భీమునిపట్నం : జివిఎంసి వెటర్నరీ విభాగం ఆధ్వర్యాన నగర పరిధిలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 21న కుక్కలను పట్టినట్లు జివిఎంసి నగర పశునియంత్రణాధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 'భౌ భోయ్ కుక్కలు' శీర్షికన బుధవారం ప్రజాశక్తిలో కథనం ప్రచురితమైన విషయం విధితమే. ఇందుకు స్పందించిన నగర పశు నియంత్రణాధికారి ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు.

వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం అందజేత

ప్రజాశక్తి -గాజువాక: జివిఎంసి 65వ వార్డు ప్రియదర్శిని కాలనీకి చెందిన వనవాడ నరసింగరావు వాచ్‌మ్యాన్‌గా పనిచేస్తూ ఇటీవల మృతిచెందారు. ఆ కుటుంబాన్ని వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు గురువారం పరామర్శించారు. వైఎస్ఆర్ బీమా రూ.లక్ష మంజూరైనట్లు తెలిపారు. తక్షణ సాయంగా రూ.10 వేలను మృతుని భార్య శ్యామలకు అందజేశారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దింటి మంగునాయుడు, బిఎస్.నాయక్, వాలంటీర్ దేవి, కెకె.మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన ఎస్ఐని సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి-పెందుర్తి : ఇద్దరు బాలికలపై అత్యాచారానికి పాల్పడిన పూర్ణానందస్వామిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం చేసిన ఆందోళనలో జిల్లా మహిళా నాయకులు వనజాక్షిపై మహిళా ఎస్ఐ దివ్యజ్యోతి దురుసుగా ప్రవర్తించి కొట్టారని, ఆమెను సస్పెండ్ చేయాలని కోరుతూ ఎపి మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో సుజాతనగర్ జంక్షన్‌లో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపి మహిళ సమాఖ్య విశాఖ జిల్లా అధ్యక్షులు ఎమ్ఎ.భేగం మాట్లాడుతూ జ్ఞానానంద ఆశ్రమంలో మైనర్లపై అత్యాచారం చేసిన పూర్ణానంద స్వామిజీపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో అంపావల్లి అన్నపూర్ణ, ఎన్.నారాయణ, కక్కల రజనీ, అనురాధ, రామలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-పెందుర్తి : మండల పరిషత్‌లో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో గురువారం తూతూ మంత్రంగా సాగింది. ఎంపిపి మధుపాడ నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఇఒ మాట్లాడుతూ, మండలంలో నాడు నేడు పనులతో పాటు విద్య శాఖలో వచ్చే మార్పులను వివరించారు. అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం అందిస్తున్న తీరు గురించి పరిశీలించారు. జగనన్న కాలనీలో జరుగుతున్న పనుల గురించి హౌసింగ్ ఎఇ వివరించారు. విద్యుత్ శాఖ ఎఇ ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను, పరిష్కారాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి నాగమణి మాట్లాడుతూ, ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఏదైనా మిగిలి ఉంటే వాటిని ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించుకుందామని చెప్పారు. ఇక్కడ ప్రతిపక్షం లేకపోవడంతో అధికార పక్షానికి చెందిన సర్పంచుల సంఘం అధ్యక్షులు గొరపల్లి శ్రీను ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు, గనులు తదితర శాఖల నుంచి హాజరు ఉండటం లేదని, వారి వివరణ తీసుకొని ఈ సమావేశం తూతూ మంత్రంగా కాకుండా, సమస్యలు పరిష్కారమై దిశగా కొనసాగించాలని అన్నారు. సర్పంచులు, ఎంపిటిసిలు కూడా హాజరు కావడం లేదని, సమావేశానికి బాడీ మొత్తం హాజరయ్యేలా చూడాలని ఎంపిపి కోరారు.

మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి



శంకుస్థాపన చేస్తున్న నాగిరెడ్డి

ప్రజాశక్తి -గాజువాక : మౌలిక సదుపాయాలు కల్పించడానికి అధిక కృషిచేస్తున్నట్లు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. జివిఎంసి 88వ వార్డు పరిధి మంగళపాలెం మెయిన్ రోడ్డుకు రూ.19.98లక్షలు జివిఎంసి నిధులతో హాట్ మిక్స్ తారు రోడ్డు వేయటకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమం అనంతరం వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు పలుఅంశాలపై వినతిపత్రం అందజేశారు. జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం, టిడ్కో, రాజీవ్ గృహకల్పలో నివసిస్తున్న ప్రజలు అగనంపూడికి, ప్రభుత్వ ఆసుపత్రికి, జూనియర్ కళాశాలకు, ఉన్నత పాఠశాలకు, బ్యాంకులకు, అనకాపల్లికి ఆటోలు, కార్లు, వ్యాన్లలో వెళ్లడానికి వీలుగా తలారివానిపాలెం రైల్వే అండర్ గ్రౌండ్ పాత్ వేను విస్తరించాలని కోరారు. టిడ్కో గృహాల నుంచి తలారివానిపాలెం రైల్వే అండర్ గ్రౌండ్ వరకు సీసీ రోడ్డు వెయ్యాలని, రైల్వే స్టేషన్ నుంచి అగనంపూడి జాతీయ రహదారి వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం, ఇఇ ప్రసాద్‌బాబు, ఎఇ తులసి పాల్గొన్నారు.

'విశాఖకు ఒక్క ప్రాజెక్టు అయినా ఎంపీ తెచ్చారా?'

ప్రజాశక్తి-సీతమ్మధార : రాష్ట్రంలో అత్యంత కీలకమైన విశాఖపట్నం లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీ ఎంవివి.సత్యనారాయణ విశాఖకు చెప్పుకోదగ్గ ఒక్క ప్రాజెక్టునైనా తెచ్చారా అని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ప్రశ్నించారు. పౌర గ్రంథాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విశాఖ ఎంపీగా ఎంవివి చేసింది భూకబ్జాలు, అక్రమాలు, కోట్లలో అక్రమ టిడిఆర్లు పొందడం తప్ప చిరస్థాయిగా నిలిచిపోయే ఒక్క ప్రాజెక్టు లేదన్నారు. ఏమైనా చేసినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. ఎంపీగా ఎంవివి సత్యనారాయణ ఎన్నికైన వెంటనే అత్యంత వివాదాస్పద పోతిన మల్లయ్యపాలెంలోని ఎంవివి సిటీకి రెండువైపులా విశాలమైన రహదారులు ఏర్పడ్డాయన్నారు. తన వెంచర్ల కోసం వేసిన ఈ రహదారుల పేరిట నగరపాలక సంస్థ నుంచి ఆయన కోట్ల రూపాయల టీడీఆర్‌లు పొందటం మరో కుంభకోణం అని తెలిపారు. పేద వృద్ధుల కోసం హయగ్రీవకు కేటాయించిన పదెకరాలకు పైగా భూమిని నిబంధనలకు విరుద్ధంగా ఎంపీ ఎంవివి.సత్యనారాయణ కొట్టేసారన్నారు.

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రయివేటీకరణ, రైల్వే జోన్ ఏర్పాటులో జాప్యం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో నిర్లక్ష్యం తదితర అంశాలపై ఎంపీ పార్లమెంట్‌లో కనీస ప్రస్తావన తేలేదన్నారు. తమ రియల్ ఎస్టేట్ వెంచర్ల అభివృద్ధి కోసం తప్ప విశాఖ అభివృద్ధి కోసం ఆయన చేసింది ఏమీ లేదన్నారు.

హాస్టళ్ల చుట్టూ సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ల కాంపౌండ్ చుట్టూ సీసీ కెమెరాలు అత్యవసరంగా ఏర్పాటుచేయాలని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామారావుకు విదసం ఐక్యవేదిక నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు మాట్లాడుతూ, విశాఖలో భూ కబ్జాదారులు పేట్రేగి పోతున్నారన్నారు. ఇటీవలే సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన 3500 గజాల విలువైన స్థలాన్ని పెద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారి కబ్జా నుంచి కాపాడి సాంఘిక సంక్షేమ శాఖకు అప్పగించామని, అది మళ్లీ కబ్జా దారుల గుప్పెట్లోకి పోకుండా నిరంతరం అధికారులు నిఘా ఉంచాలని కోరారు. గతంలో ఎస్సీ లబ్దిదారులకు మధురవాడలో కేటాయించిన పౌల్ట్రీ షెడ్లు అన్యాక్రాంతం కాకుండా చుట్టూ ప్రహరీ నిర్మించి, రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విదసం ఐక్యవేదిక నాయకులు కోలా హరిబాబు, ఈతలపాక సుజాత, డి.నిర్మల, కస్తూరి వెంకటరావు, బల్ల కుమార్, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

'వైసిపి పాలనలో ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలు'

ప్రజాశక్తి-సీతమ్మధార : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో వాలంటీర్లు, గృహ సారథులకే విలువ ఉందని, ప్రజలచే ఎన్నికైన ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలతో సమానంగా ఉన్నారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. గురువారం శ్రీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ, బుధవారం ముఖ్యమంత్రి వైసిపి ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో జరిగిన పరిణామాలు చూస్తుంటే రాష్ట్రంలో 151 మంది ఎమ్మెల్యేలు పరిస్థితి చూసి జాలి కలుగుతుందన్నారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో సీనియర్ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలపై నోరువిప్పే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలోని పథకాలకు జగన్, వైఎస్ఆర్ పేర్లు పెడుతున్నారని, రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రులు, గొప్ప నాయకులు ఎవరూ లేనా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు రామకృష్ణ, మహేశ్వరి పాల్గొన్నారు.

ఎయును సందర్శించిన ఇరాక్ దేశస్తులు

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఇరాక్ దేశ విద్యామంత్రిత్వ శాఖ ఇంగ్లీష్ లాంగ్వేజ్ కరికులం విభాగాధిపతి, ఏయూ పూర్వ విద్యార్థిని హింద్ ఫరూక్ అలీ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఏయూ పూర్వ విద్యార్థిగా వర్సిటీ అభివృద్ధి జరుగుతున్న విధానం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక, పెదగంట్యాడ, కూర్మన్నపాలెం, అక్కిరెడ్డిపాలెం, ఆటోనగర్, షీలానగర్ విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో ఫీడర్ల నిర్వహణ, మరమ్మతు పనుల్లో భాగంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బికె.నాయుడు తెలిపారు. శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గాంధీనగర్, సమతానగర్, చినగడపూరు, పెదగడపూరు, వినాయకనగర్, గొంతెనవానిపాలెం, సుందరయ్య కాలనీ, అఫీషియల్ కాలనీ, శ్రీనగర్, దిబ్బపాలెం కాలనీ, కృష్ణదేవరాయనగర్, పాతకర్ణవానిపాలెం, స్వతంత్రనగర్, పోర్టురోడ్డు, వై.కూడలి, సర్దార్‌నగర్, విశ్వేశ్వరాయనగర్, ఎల్‌బి.నగర్, తోకాడ, డ్రైవర్స్ కాలనీ, కుంచమాంబకాలనీ, షీలానగర్, గవర జగ్గయ్యపాలెం, హరిజన జగ్గయ్యపాలెం, వెంకటేశ్వర కాలనీ, నాతయ్యపాలెం, కిమ్స్ ఆసుపత్రి, పోర్టు రోడ్డు ఏరియా పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

61వ వార్డులో తాగు నీరు

ప్రజాశక్తి- ములగాడ : జివిఎంసి 61వ వార్డు పరిధి మల్కాపురం మార్కెట్ వీధిలో పాడైన తాగునీటి ట్యాంకర్‌కు మరమ్మతులు చేసి నీటిని అందించారు. ట్యాంకర్‌కు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరారు. దీనిపై వెంటనే పశ్చిమ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ స్పందించి జివిఎంసి అధికారులతో మాట్లాడి కొత్త పైపులైన్ ప్రాజెక్టు నిర్మాణానికి నాంది పలికారని కార్పొరేటర్ కొణతాల సుధ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బి.నాగభూషణం, వైసిపి నాయకులు చట్టి నూకరాజు, నూకరెడ్డి, గ్రామ పెద్దలు, మార్కెట్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

సౌజన్యకు సన్మానం

ప్రజాశక్తి-సీతమ్మధార : ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ 30వ వార్షికోత్సవాలు సందర్భంగా ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ఇటీవల అద్భుతమైన గీతాలు పాడి ప్రథమ స్థానం పొందిన సౌజన్య భాగవతులను ఉపకార్ స్వచ్ఛంద సంస్థ అధినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు సన్మానించారు. తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్-2లో సౌజన్య భాగవతుల అర్జున్‌రెడ్డి చిత్రంలో 'గుండెలోనా' పాటతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారని అచ్యుతరావు తెలిపారు. చిన్ననాటి నుంచే కర్ణాటక సంగీతంలో మంచిపట్టున్న సౌజన్య భాగవతుల తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమా పాటల ద్వారా ప్రేక్షకులకు చేరువయ్యారని పేర్కొన్నారు. సౌజన్యకు సత్కారం అనంతరం "ఓ సజీవ శిల్ప సుందరి" శీర్షికన సినీ సంగీత విభావరి ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్, సినీనటుడు కంచర్ల ఉపేంద్ర, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, విశాఖ సంగీత కళాకారుల సంఘం గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు పాల్గొన్నారు.

సాగునీరు లేక ఎండుతున్న చెరుకు తోటలు

దిక్కుతోచని స్థితిలో కన్నీరు పెడుతున్న రైతులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మండుటెండలు, సాగునీటి కొరత కారణంగా మండలంలో చెరుకు తోటలు ఎండిపోతున్నాయి. రైతులు చేసేదేమీ లేక నిస్సహాయ స్థితిలో కన్నీరు పెడుతున్నారు. పంట పండించేదెలా? జీవనం సాగించేదెలా? అని అల్లాడిపోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమంది పాలకులు వచ్చినా సాగునీటి కష్టాలు నెరవేరటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అచ్యుతాపురం మండలంలోని తిమ్మరాజుపేట, పెదపాడు, కాజీపాలెం, జగ్గన్నపేట, ఎం.జగన్నాధపురం, ఎర్రవరం, హరిపాలెం తదితర గ్రామాల్లో వందలాది ఎకరాలలో ప్రతి ఏటా చెరుకు పంటను రైతులు సాగు చేస్తున్నారు. కొంత మందికి మాత్రమే గొట్టపు బావులున్నాయి. అత్యధిక భాగం వర్షాధారం పైన ఆధారపడి సాగు చేస్తున్నారు. కొంతమంది కాలువలు ద్వారా వచ్చే నీటిని ఉపయోగించుకొని చెరుకు తోటలు పెంచుతున్నారు. అవసరమైన మేరకు సాగునీరు ఉంటేనే చెరుకు పంట ఎదుగుదల స్పీడ్‌గా ఉంటుంది. ప్రధానంగా జనవరి నెల నుంచి చెరుకు తోటలకు సాగునీరు చాలా అత్యవసరం. అయితే అప్పటి నుంచి వర్షాలు పడవు. సాగునీటి కాలువలు ఎండిపోతాయి. దీంతో చెరుకు తోటలు తడపడానికి నీటి సమస్యను రైతులు తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం సాగునీటి సమస్య రైతులను వెంటాడుతుంది. ఈ ఏడాది అత్యధిక ఉష్ణోగ్రతతో ఎండలు మెండుగా కాస్తున్నాయి. దీంతో సాగునీటి సమస్య మరింత అధికంగా ఉంది. మండలంలోని ఎం.జగన్నాధపురం గ్రామంలో గట్టపు సత్యరావు పంట ఎండిపోయింది. ఇలా ఆ గ్రామంలో సుమారు 20 హెక్టార్లు వరకు చెరుకు పంట ఎండిపోయినట్లు రైతులు చెబుతున్నారు.

ఎం.జగన్నాధపురంలో సాగునీరు లేక ఎండిన చెరకు తోట

ఆధునిక వ్యవసాయ పద్ధతులైన డ్రిప్ ఇరిగేషన్ ఒక విధానం కాగా, స్ప్రింక్లర్ ద్వారా నీటిని పిచికారి చేయడం మరొక విధానం. చిన్న మొక్కలు సైజులో గ్రీనరీ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇటువంటి సదుపాయాలు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతులకు సరఫరా చేయాల్సి ఉంది. కాని ఇవేవీ రైతులకు అందుబాటులో లేవు. ప్రభుత్వాలు ప్రకటనలు చేస్తున్నా ఆచరణలో ఆ సదుపాయాలను రైతులకు కల్పించడం లేదు. కొంతమంది రైతులు సబ్ మెరిసిబుల్ గొట్టపు బావుల ద్వారా వ్యవసాయం చేస్తున్నారు. అయితే అత్యధిక మంది రైతులకు సరిపడా భూమి లేక, పెట్టుబడి పెట్టే ఆర్థిక స్థోమత లేక సబ్ మెరిసిబుల్ గొట్టపు బావులు వేసుకోలేకపోతున్నారు. దీంతో వీరంతా వర్షం కోసం ఆకాశం వైపు ఎదురుచూపులు చూస్తున్నారు. వర్షాల్లేక, ఎండలకు చెరుకు తోటలు ఎండిపోతుంటే రైతులు కన్నీరుపెడుతున్నారు.

సాగునీటి సౌకర్యాలు కల్పించాలి

ఇప్పటికే పంచదార ఫ్యాక్టరీలు మూసివేయడం, పండించిన బెల్లానికి గిట్టుబాటు ధర లేకపోవడం, ఎండలకు ఎదుగుదల లేక దిగుబడి తగ్గిపోవడం వంటి కారణాల వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. దీంతో చెరుకు సాగుపై రైతులు అంతగా ఆసక్తి చూపడం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో చెరుకు సాగును ప్రోత్సహించేందుకు ఆసక్తి ఉన్న రైతులందరికీ సబ్ మెరిసిబుల్ గొట్టపు బావులు ప్రభుత్వం మంజూరు చేయాలి. ఇతర సాగునీటి సౌకర్యాలు కల్పించాలి. అలాగే పంట ఎండిపోవడం వల్ల పంట నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి. గిట్టుబాటు ధర కల్పించాలి.

- కర్రి అప్పారావు,
ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు

విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

విద్యుత్ ఛార్జీలు పెంపుపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి-పరవాడ : అదనపు విద్యుత్ ఛార్జీలు వేయడంపై మండలం కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యాన గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే రద్దు చేయలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు వివి.రమణ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు పెరగడంతో సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పిపి.నాయుడు, ఎ.రాంబాబు, డి.నూకరాజు, ఎ.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ జంక్షన్‌లో బస్టాప్ ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి గాంధీనగర్ జంక్షన్‌లో ఒకటో సచివాలయం ఎదురుగా ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక ఎంపీ డాక్టర్ బివి.సత్యవతికి ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేదిక నాయకులు డాక్టర్ చిన్నియాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొబ్బిలి గోవిందరాజు మాట్లాడుతూ ఇక్కడ బస్ స్టాప్ ఏర్పాటు చేయడం వల్ల విజయరామరాజుపేట, గాంధీ నగర్, గుండాలవీధి, లక్ష్మీదేవిపేట, మిర్యాల కాలనీ తదితర ప్రాంతాల ప్రజలు చోడవరం, మాడుగుల, పాడేరు వంటి ప్రాంతాలకు అధిక సంఖ్యలో బస్సు ప్రయాణం చేసేందుకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ సెంటర్లో బస్ స్టాప్ లేకపోవడం వలన ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకొని ఎంపీ నిధులతో బస్ స్టాప్‌కి అవకాశం కల్పించి, బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన

ప్రజాశక్తి -వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది పంచాయతీలో గురువారం జగనన్న సురక్షపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈఒపిఆర్‌డి లోవరాజు మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు ప్రతి కుటుంబాన్ని సందర్శించి వారి సమస్యలు గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. వడ్డాదిలో శుక్రవారం జరగనున్న గడపగడపకు మన ప్రభుత్వాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి దొండా రాంబాబు, వైస్ ఎంపీపీ దొండా లలిత నారాయణమూర్తి, సర్పంచ్ కోరుకొండ కామలక్ష్మి, ఉపసర్పంచ్ దాడి సూరి నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కొబ్బరి మొక్కల నాటివేత

ప్రజాశక్తి- సబ్బవరం

మండల కేంద్రంలోని దండుకొనేరు పార్కు సుందరీకరణ పనులలో భాగంగా కొబ్బరి మొక్కలను గురువారం నాటారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిపిఒ ఆర్.శిరీషారాణి మాట్లాడుతూ ఎన్ఆర్ఈజిఎస్ నిధులు రూ.4 లక్షలు, పంచాయితీ నుండి రూ.4 లక్షలు వెచ్చించి సుందరీకరణ చేపట్టడం అభినందనీయమన్నారు. పంచాయితీ ఇఒ కె.మూర్తిబాబు మాట్లాడుతూ ఈ పార్కులో వాకింగ్ ట్రాక్, కూర్చునే బెంచీలు, పార్కు చుట్టూ రక్షణ పెన్సింగ్ పనులు చేయాల్సి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్సి నాగలక్ష్మి, ఎంపీడీఓ రమేష్ నాయుడు, ఈఓఆర్డీ మహేష్, సర్పంచ్ డి.ప్రసాదరావు, వార్డు సభ్యులు కర్రి బాబు, చిత్రాడ శ్రీను, బాదిరెడ్డి లక్ష్మణ్, పల్లా తాతారావు తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి మొక్క నాటుతున్న డిపిఒ శిరీషరాణి

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి

ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి

ప్రజాశక్తి - కశింకోట

తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు చాలా తక్కువగా ఉన్నాయని, ప్రసవాలు పెంచాలని జిల్లా కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి ఆదేశించారు. మండలంలోని తాళ్ళపాలెం పిహెచ్‌సిని గురువారం కలెక్టర్ సందర్శించారు సిబ్బందిని పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఒపి, ల్యాబ్, మందులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం పనితీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హేమంత్, ఎఫ్‌పిసి ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.జ్యోతి, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రమేష్, హెల్త్ సూపర్ వైజర్ శివరామకృష్ణ, శివ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మా వ్యర్థ జలాలతో ఇబ్బందులు

- మృత్యువాత పడుతున్న పశువులు
- రోగాల బారిన ప్రజలు
- నాశనమవుతున్న పంటలు

ప్రజాశక్తి-రాంబిల్లి

అచ్చుతాపురం ఎస్ఇజెడ్ పరిధిలోని రాంబిల్లి మండలం లాలం కోడూరు గ్రామం శివారులో ఉన్న ఫార్మా కంపెనీలు విడుదల చేస్తున్న వ్యర్థ జలాలు వల్ల ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంట పొలాల్లో ఈ వ్యర్థ జలాలు నిల్వ ఉండటం వల్ల పంటలు పూర్తిగా నాశనమవుతున్నాయి. ఈ వ్యర్థ జలాలు పశువులు తాగి మృత్యువాత పడుతున్నాయి. ఫార్మా కంపెనీ నుండి విడుదలైన విష వాయువులను పిల్చడం వల్ల ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. ప్రధానంగా కీళ్ల నొప్పులతో ముసలి వాళ్లు, గర్భిణులు ఇబ్బంది పడుతున్నారు. ఫార్మా కంపెనీల నుండి విడుదలయ్యే విష జలాలు, విష వాయువుల నుండి తమకు రక్షణ కల్పించాలని అనేకసార్లు కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీలు వస్తే తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని, బతుకులు బాగుంటాయని ఆశించిన తాము భూములిస్తే ఇప్పుడు ఒక వైపు ఉపాధి లేక, మరో వైపు కాలుష్యం బారిన పడి అనేక అవస్థలు పడుతున్నామని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫార్మా వ్యర్థ జలాలకు నల్లగా మారిపోయిన నీరు

అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణ చేపట్టాలని

సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

రాస్తారోకో చేస్తున్న సిపిఎం నాయకులు, కార్మికులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు విస్తరణ చేపట్టి పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన గురువారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ రహదారి గుండా భారీ, అతి భారీ వాహనాలు ప్రతిరోజు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నాయని, రోడ్డులో పెద్ద పెద్ద గోతులు ఉండడం వలన తరుచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ఎస్ఇజెడ్ పరిశ్రమల కార్మికుల రాకపోకలకు వందలాది బస్సులు ఈ మార్గంలో తిరుగుతున్నాయన్నారు. ఈ రోడ్డులో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై కాళ్లు చేతులు పోగొట్టుకొని వికలాంగులుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్గంలో ప్రయాణించే వారు క్షేమంగా ఇంటికి వెళ్తామన్న నమకాన్ని కోల్పోయారన్నారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టి పూర్తిస్థాయిలో రోడ్లు వేస్తామని పలు మార్లు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారుగాని నేటి కార్యరూపం దాల్చలేదని పేర్కొన్నారు. తాత్కాలికంగా రోడ్డు మరమ్మతులు చేపట్టి చేతులు దులుపుకోవడం కాకుండా రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి పూర్తిస్థాయిలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ప్రజానీకాన్ని సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రొంగలి రాము, కూండ్రపు సోమునాయుడు, అప్పారావు, దుర్గ, దమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్ దారుణ హత్య

- అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో పలు కేసుల్లో నిందితుడు
- స్వచ్ఛందంగా లొంగిపోయిన ముగ్గురు నిందితులు

మృతుడు కన్నబాబు (ఫైల్ ఫొటో), సంఘటనా స్థలంలో పరిశీలిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి- అనకాపల్లి

అనకాపల్లి మండలం ఊడేరు రోడ్డుపై రౌడీ షీటర్ రాజాన కన్నబాబు(34) బుధవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం... విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో పలు కేసుల్లో నిందితుడుగా ఉన్న రౌడీ షీటర్ కన్నబాబును బుధవారం రాత్రి అనకాపల్లికి చెందిన సురేంద్ర అనే వ్యక్తితోపాటు మరో ఇద్దరు ఇంటి నుంచి తీసుకువెళ్లారు. మద్యం సేవించి అక్కడున్న మద్యం బాటిల్‌తో కొట్టి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో వారి మధ్య విభేదాలు ఏర్పడి జరిగిన గొడవ కారణంగానే హత్య చేసినట్లు తెలుస్తోంది.

మృతుడు 14 కేసుల్లో నిందితుడు

రౌడీ షీటర్ అయిన మృతుడు కన్నబాబు ఉమ్మడి విశాఖ జిల్లాలో 14 కేసుల్లో నిందితుడు. సఫారీ గ్యాంగ్‌తో చేతులు కలిపి కిడ్నాప్‌లు, భూతగాదాలు, సెటిల్మెంట్లు చేస్తుండేవాడు. రెండేళ్ల కిందట విశాఖ నగర బహిష్కరణకు గురైన కన్నబాబు 2021 నుండి అనకాపల్లిలో తన తల్లితో కలిసి నివాసముంటున్నాడు. ఇటీవల ఒక వ్యక్తిని హత్య చేసేందుకు 70 లక్షల రూపాయలకు బేరం కుదుర్చుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. కన్నబాబుపై ఆరిలోవ పోలీస్ స్టేషన్లో గంజాయి, హత్యాయత్నం కేసు, కారు కొనుగోలు వంటి పలు కేసులున్నాయి. రౌడీ షీట్ కేసును పెందుర్తి పోలీస్ స్టేషన్ నుంచి అనకాపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

ఒక వ్యక్తిని హత్య చేసేందుకు కన్నబాబు తీసుకున్న 70 లక్షల రూపాయల విషయంలో ఇరువర్గాల మధ్య గొడవ జరిగి హత్య చేసి ఉంటారా, లేదా రియల్ ఎస్టేట్‌లో విభేదాలు కారణంగా అనేది పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ హత్య కేసులో సురేంద్రతో పాటు మరో ఇద్దరు నిందితులు స్వచ్ఛందంగా లొంగిపోయారు. కేసును రూరల్ సిఐ రవికుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

పెద గొల్లలపాలెం సచివాలయంలో

భూముల రిజిస్ట్రేషన్ ప్రారంభం

ప్రజాశక్తి- సబ్బవరం

మండలంలోని పెద గొల్లలపాలెం సచివాలయంలో భూముల రిజిస్ట్రేషన్‌ను స్థానిక తహశీల్దార్ బి.సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. విప్పాక అగ్రహారం రెవెన్యూ పరిధిలోని ఎం.సావిత్రికి చెందిన భూమికి రిజిస్ట్రేషన్ చేసి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోపాడ అప్పారావు, ఎంపీటీసీ దాసరి లక్ష్మి, సర్వేయర్ కె.హరి, కార్యదర్శి మహాలక్ష్మి నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి- అనకాపల్లి

మండలంలోని తుమ్మపాల గ్రామంలో గురువారం రైతులకు విత్తనాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు మాట్లాడుతూ 830 మంది రైతులకు వరి, జనుము, పిల్లి పెసర, జీలుగ విత్తనాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చదరం చిన్న, ఎంపీటీసీలు పంచదారల కన్నారావు, పన్నీరు వెంకటలక్ష్మి చంటి, వద్దాది భారతి అశోక్, వార్డ్ మెంబర్లు తర్రా సత్యారావు, ఎన్నంశెట్టి రామారావు, కొణతాల చంటమ్మ అర్జున్, వెలగా మోదీనాయుడు, నాయకులు పీలా బుజ్జి, పీలా విశ్వేశ్వరరావు, షరీఫ్, బుద్దా లహరి, ఆర్టీసీ సత్యనారాయణ, పెంటకోట జగన్, గొంతెన శ్రీను పాల్గొన్నారు.

టైలర్ గౌరీష్‌కు ఆర్థికసాయం

ప్రజాశక్తి-అనకాపల్లి

ఇటీవల గుండె ఆపరేషన్ చేసుకున్న టైలర్ కొర్రుప్రోలు గౌరీష్‌కు అనకాపల్లి టైలర్ యూనియన్ వ్యవస్థాపకులు బొజ్జి అప్పారావు (కచ్చన్ టైలర్) ఆధ్వర్యంలో యూనియన్ సభ్యుల సహకారంతో రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ డివిఎస్ నారాయణరావు, గౌరవ అధ్యక్షులు కానూరు జగ్గారావు, క్రౌన్ టైలర్ ఈశ్వరరావు, ఎం కుమార్, ఎ.మహేష్, జగదీష్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి- కశింకోట

కశింకోటలో గొన్నాబత్తులు లక్ష్మి ఇటీవల మృతి చెందగా, వైఎస్ఆర్ బీమా కింద తక్షణ సాయం రూ.10వేలు గురువారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంత్రి జయరజనీ, కార్యదర్శి రమేష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- రాంబిల్లి

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయాలని జరుగుతున్న పోరుకేక పాదయాత్ర పోస్టర్ సిపిఎం నాయకులు గురువారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు జి దేముడు నాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వేలాది ఎకరాలు ఇచ్చిన గిరిజన రైతులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం న్యాయం చేయాల్సి ఉన్నప్పటికీ, నేటికీ నిర్వాసితులకు పునరావాసం కల్పించడం లేదన్నారు. వరదల్లో ముంపునకు గురైన ప్రజలకు ఇప్పటికీ ఇల్లు నిర్మించలేదన్నారు. ఈనెల 20 నుండి జూలై 4 వరకు జరుగు పాదయాత్రతో రాష్ట్ర ప్రజానీకం రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్ పవన్ కుమార్, వై రాము, సిహెచ్ నూకన్నా, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

బాలికపై అత్యాచారం కేసులో

పూర్ణానందను కఠినంగా శిక్షించాలని నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి

విశాఖ జ్ఞానానంద ఆశ్రమంలో 15 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసిన పూర్ణానంద స్వామీజీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో గురువారం అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల జిల్లా కార్యదర్శులు జి.ఫణీంద్రకుమార్, వియపు రాజు, సుభలక్ష్మి మాట్లాడుతూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ స్వామీజీలు, బాబాలు, పాస్టర్లు, మతపెద్దలు అమ్మాయిలపై అత్యాచారానికి పాల్పడుతున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాళ్లకి కొమ్ము కాస్తుండడంతో వారిపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని పేర్కొన్నారు. దీంతో తరచూ బాలికలు, మహిళలు లైంగిక దాడులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణగా నిర్భయ, పోక్సో, దిశ చట్టాలు ఉన్నా వాటిని అమలు పరచడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. పూర్ణానంద స్వామీజీని శిక్షించాలని జ్ఞానానంద ఆశ్రమం వద్ద నిరసన తెలియజేసిన మహిళ సంఘాల నాయకులపై చేయి చేసుకున్న మహిళ ఎస్సైని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సతీష్, పవన్, కనక మహాలక్ష్మి, భవాని, దేవి, రమణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

జులై 21 నుండి ఓటర్ల జాబితా సవరణపై ఇంటింటి సర్వే

మాట్లాడుతున్న ఆర్‌డిఒ చిన్నికృష్ణ

ప్రజాశక్తి- అనకాపల్లి

అనకాపల్లి నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ల వివరాలపై బిఎల్ఓలందరూ జులై 21 నుండి ఆగస్టు 20వ తేదీ వరకు ఇంటింటి సర్వే చేయాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి, అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బిఎల్ఓలతో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇంటింటా సర్వేలో భాగంగా ఓటర్ల జాబితాతోపాటు ఫారం 6, 7, 8ను తీసుకువెళ్లాలని సూచించారు. ఆయా ఇళ్లలో ఈ ఏడాది అక్టోబర్ ఒకటోతేదీ నాటికి 18 ఏళ్ల నిండనున్న వారిని గుర్తించి వారికి ఫారం-6 ద్వారా కొత్తగా ఓటర్ల నమోదు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీనాటికి 18 ఏళ్ల నిండనున్న వారి వివరాలను ముందస్తుగా సేకరించి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లుండి మరణించిన వారు, శాశ్వత వలసలను గుర్తించి, వాటిని పూర్తిగా నిర్ధారించుకున్నాక, ఫారం7 ద్వారా తొలగింపు చేయాలని సూచించారు. ఓటరు కార్డులో ఏమైనా సవరణలను ఉంటే వాటిని ఫారం-8 ద్వారా సరిచేయాలని సూచించారు. సమావేశంలో జివిఎంసి జోనల్ కమిషనర్ వెంకటరమణ, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ అధికారి, తహశీల్దార్ పివిఎల్ఎన్.గంగాధర్, ఎంపిడిఒ కెవి.నరసింహరావు, ఇఒపిఆర్డి ధర్మారావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

ప్రజలకు నమస్కారం చేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

గ్రామాల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -అచ్యుతాపురం

అచ్యుతాపురం పంచాయతీ పరిధిలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు రాజు చేపట్టారు. పంచాయతీ పరిధిలోని ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నదీ లేనిది అడిగి తెలుసుకున్నారు. వారికి మంజూరైన వివరాలను ఆయన చదివి వినిపించారు. గురువారంతో ఎలమంచిలి నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె విమల నాయుడు, కోన బుజ్జి, జడ్పిటిసి సభ్యుడు లాలం రాము, నార్ల కుమార్, చేకూరి శ్రీనివాసరాజు, ఒడిసిల శ్రీనివాసరావు, డిఎస్ఎన్ రాజు, పల్లి శేషగిరిరావు, తహశీల్దారు వై శ్రీనివాసరావు ఎంపిడీవో విజయలక్ష్మి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళీరావు, ప్రభుత్వ అధికారులు, సర్పంచులు ఎంపిటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పరవాడ : జివిఎంసి 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం సచివాలయం -387 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి 79వ వార్డు అధ్యక్షులు అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, కాసు అంజి రెడ్డి, కర్రి వినోద్ కుమార్, పూర్ణానంద శర్మ, రవి, పందిరి రమణ, రెబ్బా నరేష్, కల్యాణి, ఎల్లపు ప్రసాద్, నర్సింగ్, కిషోర్, యుసిబి ఎంపిడి రాము, వాటర్ సప్లై ఎఇ రాజ్ కుమార్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

నేటి ముగింపు సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన సందర్భంగా శుక్రవారం స్థానిక మండల కాంప్లెక్స్ సముదాయం వద్ద నిర్వహిస్తున్న ముగింపు సభను విజయవంతం చేయాలని ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించి గురువారం నాటికి 175 రోజులు పూర్తయిందని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ ఇంటింటికి వెళ్లి కలుసుకోవడం జరిగిందని చెప్పారు. 2000 పైగా సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. శుక్రవారం ముగింపు సభకు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర మంత్రులు బూడి ముత్యాలనాయుడు, గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, అనకాపల్లి ఎంపీ బివి.సత్యవతి, పలువురు ఎమ్మెల్యేలు హాజరవుతున్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు దీనిని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో డిసిసిబి మాజీ చైర్మన్ యు.సుకుమార వర్మ, నాయకులు కోన లచ్చన్ననాయుడు, బోదుపు గోవింద, లాలం రాము, దేశంశెట్టి శంకర్రావు, పెంటకోట సోమ సత్యనారాయణ, కె.విమల నాయుడు పాల్గొన్నారు.

యువత మంచి మార్గంలో పయనించాలి

ప్రజాశక్తి-కె.కోటపాడు

యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలని స్థానిక ఎస్ఐ ఆర్.ధనుంజయ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చేందుకు యువత నడుం బిగించాలన్నారు. చెడు మార్గాలలో యువకులు పయనిస్తే సమాజం పాడవుతుందని, విద్యార్థి దశ నుండే మంచి మార్గంలో పయనించేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం మూడు రోడ్ల జంక్షన్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యన్న కళాశాల విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

మానవహారం చేస్తున్న పోలీసులు, విద్యార్థులు

వైసిపి పాలన అప్పుల పుట్ట!

జగన్ ప్రభుత్వంపై టిడిపి ముఖ్యనేతల ధ్వజం

ఘనంగా ప్రారంభమైన భవిష్యత్ గ్యారెంటీ చైతన్యయాత్ర

ప్రజాశక్తి -నక్కపల్లి/పాయకరావుపేట :వైసిపి నాలుగేళ్ల పాలనలో అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ అప్పులపుట్టలా మారిపోయిందని టిడిపి మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు ధ్వజమెత్తారు. భవిష్యత్ గ్యారెంటీ చైతన్య బస్‌యాత్ర మండలంలో ఉద్దండపురం పైలెట్ వాటర్ ప్రాజెక్ట్‌ను సందర్శించి సెల్ఫీ చాలెంజ్ చేసింది. ఈ సందర్భంగా కళావెంకటరావు మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రం 30ఏళ్ల వెనక్కు వెళ్లిపోయిందని, రూ.18 లక్షల కోట్ల అప్పులతో అథోగతి పాలైందన్నారు.టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పాలన దోపిడీ, అరాచకాల మయమని మండిపడ్డారు .పాయకరావుపేట నియోజకవర్గంలో 120 గ్రామాలకు పూర్తిస్థాయిలో తాగునీటి సరఫరాకు నాడు ఎమ్మెల్యేగా ఉన్న వంగలపూడి అనిత తన దృష్టికి తేగా రూ.140 కోట్ల అంచనాతో పైలెట్ వాటర్ ప్రాజెక్టు మంజూరు చేశామని, తాను పంచాయతీరాజ్ మంత్రగా రూ.80కోట్లు, తర్వాత లోకేష్ రూ.40కోట్లు కేటాయించి పనులు చేపట్టినా, వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్లక్ష్యం చేసిందన్నారు.. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, సుపరిపాలన కావాలన్నా మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమన్నారు. బస్‌యాత్ర ఉపమాక చేరిన సందర్భంగా వెంకన్న ఆలయాన్ని టిటిడిలో విలీనం చేసి అభివృద్ధికి చర్యలు చేపట్టినా, వైసిపి వచ్చాక అంతా తారుమారైందని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు అనిత సెల్ఫీఛాలెంజ్ చేశారు.

పాయకరావుపేట : వైసిపి పాలనలో అరాచకాలు అక్రమాలను ప్రజలకు వివరించడంతోపాటు తెలుగుదేశం అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమాన్ని ప్రజలకు వివరించే లక్ష్యంతో చేపట్టే భవిష్యత్ గ్యారెంటీ చైతన్య బస్సు యాత్ర గురువారం పాయకరావుపేటలో ప్రారంభమైంది పాయకరావుపేటలో పాండురంగ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జిల్లాలో నిర్వహించే బస్‌యాత్ర ప్రారంభించారు. వైజంక్షన్‌లో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి ముఖ్యనేతలు యనమల రామకృష్ణుడు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, కిమిడి కళావెంకటరావు, బండారు సత్యనారాయణ మూర్తి, పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, మాజీ స్పీకర్ ప్రతిభాభారతి, పప్పల చలపతిరావు, లలితాకుమారి, సంధ్యారాణి, గణబాబు, నాలుగు మండలాల మండల పార్టీ అధ్యక్షులు చిట్టిబాబు, జానకి శ్రీను, కొప్పిశెట్టి వెంకటేష్, ఎజ్జర్ల వినోద్ రాజు, అమలకంట అబద్ధం, పల్లా విలియం కేరి, కంకిపాట్టి వెంకటేశ్వర్లు, వేములపూడి అప్పారావు, ,కొండబాబు, నూకరాజు, బుజ్జి ,కాశీ నాయుడు పాల్గొన్నారు

చైతన్యయాత్ర ప్రారంభోత్సవంలో టిడిపి ముఖ్యనేతలు

రోగులందరినీ రిఫర్ చేస్తున్నారు..

రమేష్ కుమార్ దష్టికి సమస్యలు తీసుకువెళ్తున్న వీసం

ప్రజాశక్తి -నక్కపల్లి : నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి చిన్న సమస్యలపై వచ్చిన రోగులను కూడా స్థానిక వైద్యులు అనకాపల్లి ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ విన్నవించారు. గురువారం వైద్య ఆరోగ్య శాఖ కో ఆర్డినేటర్ రమేష్‌కుమార్ ఆసుపత్రి ఆకస్మిక సందర్శనకు వచ్చిన సందర్భంగా పలు సమస్యలను విన్నవించారు.

చిన్న ప్రమాదాలతో గాయపడినా, మరేదైనా అనారోగ్య సమస్యతో ఆసుపత్రికి వచ్చిన రోగులకు ప్రథమ చికిత్సను అందించి వెంటనే అనకాపల్లి ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారని, దీంతో ఈ ప్రాంత రోగులు నానా అవస్థలు పడుతున్నారని,ఆసుపత్రికి రావాలంటే భయపడుతున్నారని రమేష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు .ఆసుపత్రిలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి రోగులకు పూర్తిస్థాయి వైద్యం అదేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై రమేష్‌కుమార్ స్పందిస్తూ, ఇకపై ఆసుపత్రికి వచ్చిన రోగులను అనకాపల్లి ఆసుపత్రికి రిఫర్ చేస్తే, కేసుకు సంబంధించిన వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ జనార్ధన్‌కు సూచించారు. అనంతరం వార్డులను పరిశీలించి ,వైద్యం అందుతున్న తీరుపై రోగులను అడిగి తెలుసుకున్నారు. రక్తదానంపై విద్యార్థులతోపాటు ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, జెడ్‌పిటిసి గోసల కాసులమ్మ, మండల ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, వైసిపి నాయకులు పొడగట్ల పాపారావు, కొప్పిశెట్టి హరిబాబు, భార్గవ్ బంగార్రాజు, ఎం.తాతారావు, వై.సత్యనారాయణ పాల్గొన్నారు.

రెండు వారాల్లో మూడు మండలాలకు బదిలీ

మహిళా అధికారితో ఆడుకుంటున్న అధికారులు

ప్రజాశక్తి-రోలుగుంట : ఇటీవల మండల తహశీల్దార్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ త్రివేణి ఇద్దరిని బుచ్చయ్యపేట మండలానికి జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి బదిలీ చేశారు. ఈ నెల 9న ఇక్కడి నుంచి రిలీవై బుచ్చయ్యపేట మండలంలో విధుల్లో చేరారు. మళ్లీ ఈ నెల 19న డిప్యూటేషన్‌పై ఆమెను రోలుగుంట కార్యాలయానికి బదిలీ చేశారు. రెండు రోజులు పని చేశారు. మళ్లీ 21వ తేదీన యలమంచిలి రైస్ గొడౌన్ ఇన్‌ఛార్జిగా డెప్యుటేషన్ వేసినట్లు తెలిసింది.ఒక మహిళ అధికారిణి రెండు వారాల్లోనే మూడు మండలాలకు బదిలీ, డెప్యుటేషన్ పేరుతో తిప్పడంపై విమర్శలు వస్తున్నాయి.

నేడు జాబ్‌మేళా

ప్రజాశక్తి- మాడుగుల: 2022-23 ఆర్థిక సంవత్సరంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుక్రవారం విశాఖపట్నంలో జాబ్ మేళా జరుగుతుందని ఎంపిపి పెద్దబాబు తెలిపారు

విశాఖలోని ఎంఎస్ఎన్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళాలో ఎంపికైన విద్యార్థులకు వేతనం చెల్లించడంతోపాటు వసతి, రవాణా సౌకర్యం కల్పించడంతోపాటు ఉచితంగా ఉన్నత చదువులు చదివిస్తారన్నారు. ఆసక్తి గల విద్యార్థులు అర్హత ధ్రువీకరణలతో శుక్రవారం ఉదయం 10 గంటలకు విశాఖలోని ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ కార్యాలయానికి హాజరు కావాలని సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ లబ్ధి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : అర్హులైన ప్రతిఒక్కరికీ గడచిన నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథక లబ్ధిని చేకూర్చిందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఇచ్చిన హామీలను 98 శాతం అమలు చేసిన సిఎం జగన్‌దేనన్నారు. 1902 నెంబరుకు ఫోనుచేసి ఫిర్యాదుల పరిష్కారానికి జగనన్నకు చెబుదాం అమలు చేసిన ప్రభుత్వం, ఇపుడు జగనన్న సురక్షను ప్రవేశపెట్టి ఇంటింటికి వెళ్లి, వార్డు సచివాలయంలో పత్యేక శిబిరాలను నిర్వహించి సమస్యలను పరిష్కరించే కార్యక్రమం చేపట్టనుందన్నారు. వాలంటీర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార చర్యలు చేపట్టడంతోపాటు సంక్షేమ లబ్ధిని చేకూరుస్తారన్నారు. ఎటువంటి రుసుం లేకుండా అవసరమైన ధ్రువీకరణలను సచివాలయంలోనే ఉచితంగా అందజేస్తారన్నారు. జగనన్న సురక్ష విజయవంతానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాలుగు మండలాల మండల స్థాయి అధికారులు, ఎంపిపిలు, జెడ్‌పిటిసి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రయాణ ఛార్జీలో 10 శాతం రాయితీ

ఆర్‌టిసి డిఎం ధీరజ్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ . ఎపిఎస్ఆర్‌టిసి బస్సుల్లో దూరప్రాంత ప్రయాణాలు చేసే వారు రానుపోను టిక్కెట్లను ఒకేసారి అడ్వాన్స్‌గా బుక్ చేస్తే ప్రయాణ ఛార్జీలో పదిశాతం రాయితీని పొందవచ్చని స్థానిక ఆర్‌టిసి డిపో మేనేజర్ ఎంఎస్ ధీరజ్ తెలిపారు ఈనెల 21 నుండి ఎసి, నాన్ ఏసి దూర ప్రాంత బస్సులలో ప్రయాణించే వారు రానుపోను టిక్కెట్లు ముందుగానే ఒకేసారి బుక్ చేసుకుంటేఈ రాయితీ సౌకర్యం వర్తిస్తుందని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు

ప్రజాశక్తి - రావికమతం: మరుపాక ఆదర్శ పాఠశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో 7, 8, 9 తరగతులలో మిగులు సీట్లు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ కె.సత్య సునీల్ తెలిపారు ఈ సీట్ల ఎంపిక ప్రక్రియ పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన, అలాగే రోస్టర్ ప్రకారం జరుగుతుందన్నారు. ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు..పూర్తి వివరాలు కోసం తమ పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- నక్కపల్లి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్నను గురువారం ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ,తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఆలయ చరిత్రను వివరించారు ముందుగా ఆయనకు తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పిశెట్టి బుజ్జి ,కొంకిపూడి దొరబాబు,ప్రగడ వీరబాబు, తోలేటి శ్రీనివాస్ తదితరులు ఘన స్వాగతం పలికారు .

22మందికి పంట రుణాలు

ప్రజాశక్తి -నక్కపల్లి : మండలంలోని వేంపాడు పిఎసిఎస్‌లో గురువారం రైతులకు వ్యవసాయ రుణాలను అందజేశారు. పిఎసిఎస్ ఛైర్ పర్సన్ సూరకాసుల రామలక్ష్మి, గోవింద్, కార్యదర్శి వీరప్పుడు చేతుల మీదుగా 22 మంది రైతులకు వ్యవసాయ రుణాలను అందజేశారు. అనంతరం రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు.

రోడ్డు, పాఠశాల సౌకర్యం కల్పించండి

సిపిఎం ఆధ్వర్యంలో మండల పరిషత్ ముట్టడి

మండల పరిషత్ వద్ద ఆందోళన చేస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి -కోటవురట్ల : తమ గ్రామానికి రోడ్డు, పాఠశాల నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని గురువారం అణుకు గ్రామానికి చెందిన గిరిజనులు సిపిఎం కార్యవర్గ సభ్యులు అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రధానకూడలి నుండి నినాదాలు చేసుకుంటూ వచ్చి మండల పరిషత్ కార్యాలయాన్ని ముట్టడించారు, రహదారి సౌకర్యం లేకపోవడంతో అత్యవసరంతోపాటు నిత్యావసరాలకు ఇబ్బందులు పడుతున్నామని, పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు నిత్యం 12 కిలోమీటర్లు కాలినడకన నడుచుకుంటూ వచ్చి చదువుకోవాల్సిన పరిస్థితి ఉందనిఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సిపిఎం నాయకులు అప్పలరాజు మాట్లాడుతూ అణుకు గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టి అభివృద్ధి పనులు చేయాలనిడిమాండ్ చేశారు అనంతరం ఎంపిడిఒ కాశీవిశ్వనాథరావుకు అణుకు గ్రామ గిరిజనులు, సిపిఎం నేతలు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

నెల్లూరు కృష్ణ స్ఫూర్తితో పోరాడుదాం

కృష్ణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : సమస్యల పరిష్కారానికి నెల్లూరు కృష్ణ స్ఫూర్తితో పోరాడుదామని అనకాపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కిల్లాడ.రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం నెల్లూరు కృష్ణ సంతాప సభ అతని స్వగృహంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, సభ్యులు కృష్ణ చిత్రపటానికి నివాళు లర్పించారు. కృష్ణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ నర్సీపట్నంలో భవన నిర్మాణ కార్మికులను ఐక్యం చేసి, వారి సంక్షేమానికి , సమస్యల పరిష్కారానికి కృష్ణ ఎనలేని కృషి చేశారని, ఆయన మరణం భవన నిర్మాణ కార్మికలకు తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రిల సంఘం మాజీ ప్రెసిడెంట్ లాలం బుచ్చయ్య , గొల్ల అప్పారావు , శ్రీను, బొంత అప్పలనాయుడు, కంద దేవుడు, నాగులపల్లి గోవిందు, పసుపులేటి రాజు, వరహాలరావు నాని పాల్గొన్నారు.

నట్టల నివారణ మందుల పంపిణీ

ప్రజాశక్తి-మాడుగుల: . మండలంలోని జాలంపల్లి గ్రామంలో గొర్రెలు, మేకలకు గురువారం నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. వైఎస్ఆర్ సంచార పశు వైద్య సేవ వాహనం ఆధ్వర్యంలో 246 గొర్రెలు, 430 మేకలకు డీవార్మింగ్ చేశారు. పేడ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కింతలి వల్లపురం పశువైద్యాధికారి పెట్ల నరేష్, సేవా వాహనం వైద్యాధికారి శైలేంద్ర, సహాయకులు మట్ట శివ, గజాల శ్రీను, వియ్యపు చంద్ర, కిషోర్, కుమారి, వైస్ సర్పంచ్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

జీవాలకు డీవార్మింగ్ చేస్తున్న వెటర్నరీ వైద్యులు, సిబ్బంది

పందూరు వంతెన నిర్మించేదెప్పుడో..?

గడపగడపలో ఎమ్మెల్యే బాబూరావును నిలదీత

బ్రిడ్జి నిర్మాణంపై ఎమ్మెల్యేను నిలదీస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి కోటవురట్ల : దీర్ఘకాలిక సమస్య అయిన పందూరు వంతెన నిర్మాణం ఎపుడు చేపట్టి, పూర్తిచేస్తారో చెప్పాలని గురువారం పందూరులో గడపగడపకు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావును గ్రామస్తులు నిరసనలు, నిలదీతలు, అడ్డగింతలతో ప్రశ్నించారు. జూలై నెలలో ఎట్టి పరిస్థితులలోనూ పనుల ప్రారంభిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చినా ప్రజలు పెదవి విరిచారు. అల్లుమయ్యపాలెం పర్యటనలో తాగునీరు, కాలనీ ఇళ్ల సమస్యలను స్థానికులు విన్నవించారు. అనంతరం పందూరులో పర్యటించగా, ఇతర మండలాల్లో కాపు కులస్తులకు ఒబిసి సర్టిపికెట్లు ఇస్తున్నా కోటవురట్ల మండలంలో మాత్రం ఇవ్వడం లేదని స్థానికులు ఎమ్మెల్యే బాబూరావు దృష్టికితేగా, వెంటనే తహశీల్దార్‌ను పిలిచి, దీనిపై ప్రశ్నించారు. ఇతర మండలాల అధికారులతో సంప్రదించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైస్ ఎంపీపీ దత్తుడు రాజు, తహశీల్దార్ జానకమ్మ, సర్పంచ్ జగదీష్, డిప్యూటీ తహశీల్దార్ సోమశేఖర్, ఎఒ చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారిని సరోజిని, ఇఒపిఆర్‌డి చంద్రశేఖర్, సిద్ధబత్తుల సత్తిబాబు, పాల్గొన్నారు.

బస్ సౌకర్యం కల్పించండి

కొత్తకోట : కల్యాణపులోవ తిరనాళ్ల సమయంలో పదుల సంఖ్యలో వచ్చే ఆర్‌టిసి బస్సులు, తర్వాత ఒక్కటైనా వచ్చే పరిస్థితి లేక రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని వేస్తారని, తర్వాత ఒక్కటీ తిరగడం లేదని ధర్మవరం జెడ్.కొత్తపట్నం గ్రామాలకు చెందిన పైలా ఆర్జియ్య నాయుడు, విద్యార్థినులు రమాపతి, చినమ్మలు ని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీకి విన్నవించారు. గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.. కొత్తకోట హాస్టల్లో తనకు సీటు ఇప్పించాలని నమ్మి దుర్గ కార్తీక్ అనే విద్యార్థి ఎమ్మెల్యే ధర్మశ్రీని కోరగా, అక్కడి. నుంచే వార్డెన్ ఫోన్ చేసి సీటు ఇప్పించారు. ఇళ్లు మంజూరైనట్లు రికార్డుల్లో ఉన్నందున తమకు ఇళ్లు ఇవ్వడం లేదని కోట మణి, తొమ్మండ్రు లక్ష్మి, పెదపూడి ఆర్జున తదితర మహిళలు ధర్మశ్రీ దృష్టికి తేగా, కుటుంబీకుల పేరుతో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, లేని పక్షంలో కొత్తకోటలో ఇళ్ల స్థలాలిస్తామనిహామీ ఇచ్చారు. సిసి రోడ్డును అనుకుని ఉన్న ఆక్రమణలు తొలగించి సిసి డ్రైన్,. కుళాయి పైపులైన్ వేయాలని జెడ్.కొత్తపట్నం ఎస్సీ కాలనీ వాసులు గొలగాన బైరాగి, అడిగర్ల చిరంజీవి. లాలం రాము తదితరులు ధర్మశ్రీకి విన్నవించారు. ఒడిశా వలస వెళ్లి అక్కడ మృతి చెందినందున తన భర్త పేరున మరణధ్రువీకరణణ ఇవ్వడం లేదని గాలి రాజబాబు భార్య పిల్లలు ధర్మశ్రీ దష్టికి తేగా, తక్షణమే తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎంపిపి సెట్టిల రాజు, ఆ గ్రామ సర్పంచ్లు గుత్తం రాజ్యలక్ష్మి అప్పారావు, విరంశెట్టి లక్ష్మి సురేష్, గాలి రమణబాబు, ఎంపిసిటి చిన్ని చినమ్మలు, గుమ్ముడు సత్యదేవ, కంచిపాటి జగన్నాధరావు మత్స భవాని ప్రసాద్, దంట్ల వెంకటరమణ పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ధర్మశ్రీకి సమస్యలు వివరిస్తున్న మహిళలు, విద్యార్థులు

ఎడ్యుకేషన్ ఫీచర్

విద్యలకు నిలయం గాజువాక

ప్రజాశక్తి -గాజువాక : ఒకప్పటితో పోలిస్తే... నేడు గాజువాక విద్యకు నిలయంగా మారింది. గాజువాక పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో ఉత్తరాంధ్రతో పాటు, ఉభయగోదావరి జిల్లాలకు చెందిన ప్రజలు గాజువాక వలస వచ్చారు. దీంతో గాజువాకలో జనాభా పెరిగింది. పిల్లలు కూడా పెరిగారు. గతంలో ఇక్కడ ఒక్క ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాత్రమే ఉండటంతో చదువుకు చాలా ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. నేడు విద్యావంతులు చిన్నచిన్న పాఠశాలలను ఏర్పాటు చేసి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యనందిస్తున్నారు. గాజువాకలో ప్రస్తుతం ఉన్న పిల్లలకు సరిపడా ప్రభుత్వ పాఠశాలలు లేకపోవడంతో బడ్జెట్ స్కూళ్లపైనే పేద, మధ్య తరగతి ప్రజల పిల్లలు ఆధారపడి చదువులు కొనసాగిస్తున్నారు. ఇందులో చదువుతున్న పిల్లలు కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు సమానంగా మార్కులు సాధిస్తున్నారు.

ఇంటర్మీడియట్ విద్యకు కూడా ప్రస్తుతం గాజువాకలో మంచి కళాశాలలు ఏర్పాటయ్యాయి. ఎంసెట్, నీట్ వంటి ప్రవేశ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు గతంలో విశాఖలోని కళాశాలల్లో ఇంటర్మీడియట్ చేర్పించేవారు. ఇప్పుడు గాజువాకలోనే ఆ తరహా కళాశాలలు ఏర్పడ్డాయి. మరోపక్క డిఫెన్స్ కళాశాలలు కూడా గాజువాకలో ఏర్పాటయ్యాయి. గాజువాక పరిసర ప్రాంతంలో వివిధ పోటీ పరీక్షకు సంబంధించిన కోచింగ్ సెంటర్‌తో పాటు, కళాశాలలు ప్రారంభమయ్యాయి. విశాఖ నగరానికి దీటుగా గాజువాక విద్యాపరంగా కూడా అభివృద్ధి చెందుతోంది. గాజువాకలో చదువుకుంటున్న దూర ప్రాంతాలకు చెందిన విద్యార్థుల కోసం హాస్టళ్లు కూడా ఏర్పాటయ్యాయి.

ఎల్‌కెజి నుంచి పీజీ వరకు ప్రస్తుతం గాజువాకలో విద్య అందుతోంది. గాజువాక పారిశ్రామిక ప్రాంతంగానే కాకుండా విద్యలో కూడా అభివృద్ధి సాధించింది. బాలికల కోసం నర్సింగ్ విద్య కూడా షీలానగర్‌లో అందుబాటులో ఉంది. డిగ్రీ, పీజీ కళాశాలలు ప్రభుత్వం ఆధ్వర్యాన ఈ ప్రాంతంలో ఉంటే బాగుంటుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలలను గాజువాకలో ఏర్పాటుచేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.